



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 35 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా బుధవారం 17 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 35 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, WED 17 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్, జీపీఎస్‌గా పనిచేస్తున్నాం

- 18 నెలలుగా ఏపీలో మ్యాజిక్ జరుగుతోంది... ఆ రహస్యం ఏంటని సీఎంలు అడుగుతున్నారు: మంత్రి నారా లోకేశ్
- భోగాపురం వద్ద జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు
- ప్రపంచ ఏవియేషన్ వర్క్ ఫోర్స్‌లో 25% తెలుగువారే ఉండాలన్నదే లక్ష్యం
- విజన్ ఉన్న నేతలను విజన్ లేనివారు ఎగతాళి చేస్తారన్న లోకేష్
- ఉచితంగా 136 ఎకరాలు అందించిన మాన్సాస్ ట్రస్ట్




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో ఒక చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని, భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలోని వర్క్ ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో జీఎంఆర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మంత్రి లోకేశ్ సమక్షంలో జరిగింది. భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని అభివృద్ధి చేయనున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీలో 18 నెలలుగా ఏదో మ్యాజిక్ జరుగుతోందని, దాని రహస్యం ఏంటని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అడుగుతున్నారు. వారికి నేను చెప్పిన సమాధానం ఒక్కటే. మా దగ్గర మిస్సైల్స్, జీపీఎస్ ఉన్నాయి. అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతిరాజు వంటి అనుభవజ్ఞులైన పెద్దలు మాకు జీపీఎస్‌లా మార్గనిర్దేశం చేస్తుంటే,

వివరాలు 2లో..

## ఆమె గట్టిగా స్పందించడంతో

# వెనక్కి తగ్గారు

- ఎన్టీఆర్ భవన్ లో చంద్రబాబు ఇష్టాగోష్ఠి
- న్యాయస్థానాల పట్ల జగన్‌కు గౌరవం లేదని విమర్శలు
- పీపీపీ విధానంపై కేంద్రమంత్రిని వైసీపీ ఎంపీలు తప్పుదోవ పట్టించారని ఆరోపణ
- రెండు రోజుల్లో టీడీపీ జిల్లా అధ్యక్షుల నియామకం
- పార్టీలో మహిళల ప్రాతినిధ్యాన్ని 30 శాతానికి పెంచుతామని వెల్లడి
- పనిచేయని కమిటీలపై ప్రతి మూడు నెలలకు సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ




**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు న్యాయస్థానాల పట్ల ఏమాత్రం గౌరవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు

వివరాలు 2లో..

## 600 బిలియన్ డాలర్ల సంపదతో ఎలాన్ మస్క్

# సరికొత్త చరిత్ర



- 600 బిలియన్ డాలర్ల సంపద సాధించిన తొలి వ్యక్తిగా ఎలాన్ మస్క్
- స్పేస్‌ఎక్స్ పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలతో భారీగా పెరిగిన సంపద
- టెస్లా షేర్ల పెరుగుదల, ఎక్స్ఏఐ వెంచర్ కూడా కారణం
- చరిత్రలోనే అత్యంత సంపన్నుడిగా మస్క్ రికార్డు

వివరాలు 2లో..

## పరకామణిలో యంత్రాలు, ఏఐ వాడండి..

# టీటీడీకి హైకోర్టు కీలక సూచన

- పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణ
- ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయమన్న హైకోర్టు
- కానుకల లెక్కింపులో యంత్రాలు, ఏఐ వాడాలని సూచన
- లెక్కింపులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వద్దని స్పష్టీకరణ



వివరాలు 2లో..

# మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు



- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
- ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ

వివరాలు 2లో..

## ఉపాధి హక్కును బలహీనపరుస్తున్నారు...

# కేంద్రం బిల్లును వెనక్కి తీసుకోవాలి



- ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం కొత్త బిల్లు
- లోక్‌సభలో బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన ప్రియాంక గాంధీ
- కొత్త చట్టంతో ఉపాధి హక్కు బలహీనపడుతుందని ఆందోళన

వివరాలు 2లో..

# ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఏపీ ఆల్ టైమ్ రికార్డు... ఇది చారిత్రాత్మకం


- ఖరీఫ్ సీజన్‌లో రికార్డు స్థాయిలో 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక మైలురాయిగా అభివర్ణించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి రూ. 5,682 కోట్లు జమ చేసినట్లు వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా 3,500 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు ప్రభుత్వ విజ్ఞప్తి

వివరాలు 2లో..



# కొత్త కానిస్టేబుళ్లకు అపాయింట్ మెంట్ లెటర్స్ అందజేసిన చంద్రబాబు, పవన్

- మంగళగిరిలో 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా నియామక పత్రాలు
- కేసులను అధిగమించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- వివేకా హత్య కేసును ప్రస్తావిస్తూ పోలీసుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు
- ఈ నెల 22 నుంచి కొత్త కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం




వివరాలు 2లో..

## ప్రజలు నన్ను ఐదేళ్లకు ఎన్నుకున్నారు...

# పూర్తి టర్మ్ నేనే సీఎం



- ఐదేళ్ల పాటు తానే సీఎంగా కొనసాగుతానని అసెంబ్లీలో స్పష్టం చేసిన సిద్ధరామయ్య
- డీకే శివకుమార్‌తో అధికార మార్పిడి ఉందన్న ఊహాగానాలకు తెరదించే ప్రయత్నం
- ప్రతిపక్ష నేత అశోక్‌తో వాగ్వాదం సందర్భంగా కీలక వ్యాఖ్యలు
- తనకు 140 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు ఉందని వెల్లడి
- బీజేపీ ఎప్పుడూ సొంతంగా అధికారంలోకి రాలేదని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీ వేదికగా ముగింపు పలికారు. ప్రజలు

వివరాలు 2లో..

## స్వయంగా కారు నడుపుతూ మోదీని

# మ్యూజియంకు తీసుకెళ్లిన జోర్డాన్ యువరాజు

- జోర్డాన్‌లో రెండు రోజుల పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ
- మోదీకి విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన జోర్డాన్ యువరాజు
- ఇరు దేశాల మధ్య 5 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యంగా చర్చలు
- పర్యటన ముగియడంతో ఇథియోపియాకు బయల్దేరి వెళ్లిన ప్రధాని
- భారత ప్రధానికి అడిస్ అబాబాలో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు



**పెన్ పవర్ డెస్క్:**భారత ప్రధాని నరేంద్ర మోదీ తన రెండు రోజుల జోర్డాన్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్నారు. మంగళవారం ఆయన తదుపరి విడత పర్యటనలో భాగంగా ఇథియోపియాకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా జోర్డాన్ యువరాజు అల్-హుస్సేన్ బిన్ అబ్దుల్లా-2 ప్రత్యేక గౌరవ సూచకంగా విమానాశ్రయానికి వచ్చి

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## చంద్రబాబు నిర్ణయాలను తమ్ముళ్లే తప్పుపడుతున్నారా?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995 నాటి నుంచి 2025 వరకూ ఏ మాత్రం రాజకీయంగా మారలేదు. ఆయన రాజకీయ నిర్ణయాలను వేగంగా తీసుకోలేకపోతున్నారని సొంత పార్టీ నేతలే అంటుంటారు. వేగంగా నిర్ణయాలు తీసుకోకపోవడం ఒకరకంగా చంద్రబాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. అలాగే అనేక సార్లు టీడీపీ ఓటమి పాలయింది. అయినా సరే చంద్రబాబు నాయుడు వ్యవహారశైలిలో మార్పు రాలేదు. గతంలో తక్కువ నియోజకవర్గాలు ఉన్నప్పుడు అదే తీరు. ఇప్పుడు 98 శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చినప్పటికీ అదే రకంగా వ్యవహరిస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు స్వతహాగా పార్టీ పరంగా క్విక్ డెసిషన్ తీసుకోలేరు. ఇందుకు ఉదాహరణ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వర్సెస్ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మధ్య చిచ్చు చల్లారలేదు. ఎన్ని సార్లు వార్నింగ్ లు ఇచ్చినా తిరువూరు పంచాయతీకి తెరపడలేదు. తాజాగా వరుస పోస్టులతో ఎంపీ వర్గానికి ఎమ్మెల్యే కొలికపూడి నిద్రలేకుండా చేస్తున్నారు. ఇటీవల కొలికపూడి ఓ మహిళతో ఉన్న ఫోటోను టిడిపి నేతలు విడుదల చేయడం టిడిపి సోషల్ మీడియా గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. కౌంటర్ గా ఇద్దరు నేతల ఫోటోలను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పోస్టు చేశారరు. తిరువూరుకు చెందిన బుడ్డయ్య , చెరుకూరి రాజేశ్వరరావులు మహిళలతో ఉన్న ఫోటోలను విడుదల చేసిన కొలికపూడి రాజేశ్వరరావు ఇల్లు కూడా చూస్తారా…? అంటూ పోస్టులు పెట్టారు. దీంతో కొలికపూడి పై ఎంపీ చిన్ని వర్గం రగిలిపోతుంది. ఏఐ ఫోటోలు విడుదల చేశారంటూ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మండిపడుతుంది.

**వైసీపీ నేతలను తెచ్చుకుని...**

మరొకవైపు నెల్లూరుతో పాటు మిగిలిన ప్రాంతాల్లో వైసీపీ నేతలను పార్టీలో చేర్చుకోవడంపై కూడా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాది కాలం కూడా లేని పదవుల కోసం ఇతర పార్టీల నుంచి నేతలను తీసుకు వచ్చి అప్పటి వరకూ పనిచేసిన వారికి ఇబ్బందులు పెడతారా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది. గతంలో వైఎస్ జగన్ కూడా ఇలాగే చేసి సొంత పార్టీ క్యాడర్ నుంచి అసంతృప్తిని ఎదుర్కొన్నారు. ఆ విషయాన్ని గుర్తు చేస్తూ కొందరు టీడీపీ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు మరో మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఈ సమయంలో వైసీపీ నుంచి నేతలను అరువు తెచ్చుకుని తమపై రుద్దుతారా? అని నెట్టింట తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద నాటికి.. నేటికి చంద్రబాబు రాజకీయ నిర్ణయాల్లో మాత్రం మార్పు లేదన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట.

## స్వయంగా కారు నడుపుతూ మోదీని మ్యూజియంకు తీసుకెళ్లిన జోర్డాన్ యువరాజు

- మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీకి స్వయంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు, జోర్డాన్ యువరాజు స్వయంగా కారు నడుపుతూ ప్రధాని మోదీని అమ్మాన్‌లోని జోర్డాన్ మ్యూజియానికి తీసుకెళ్లడం విశేషం. అక్కడ యువరాణి సుమయా బింట్ ఎల్ హసన్ వారికి మ్యూజియం విశేషాలను వివరించారు. భారత్-జోర్డాన్ బిజినెస్ ఫోరంలోనూ ప్రధాని పాల్గొన్నారు.

ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ జోర్డాన్ రాజు అబ్దుల్లా-2తో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఈ సందర్భంగా మోదీ ప్రతిపాదించారు. భారత్ యూపీఐ తో జోర్డాన్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను అనుసంధానించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య పునరుత్పాదక ఇంధనం, సాంస్కృతిక రంగం, నీటి నిర్వహణ వంటి పలు కీలక అంశాలపై అవగాహన ఒప్పందాలు కుదిరాయి.జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా బయల్దేరారు. ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్ ఆహ్వానం మేరకు మోదీ అక్కడ పర్యటిస్తున్నారు. భారత్ అధ్యక్షతన జీ20 కూటమిలో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించిన తర్వాత జరుగుతున్న ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఇథియోపియా పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

## ప్రజలు నన్ను ఐదేళ్లకు ఎన్నుకున్నారు... పూర్తి టర్మ్ నేనే సీఎం

- మొదటి పేజి తరువాయి

తనను ఐదేళ్ల కాలానికి ఎన్నుకున్నారని, పూర్తికాలం తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని మంగళవారం నాడు శాసనసభలో ఆయన తెగేసి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సీఎం రేసులో ఉన్న నేపథ్యంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గతంలో సీఎం పదవి మార్పుపై అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చెప్పిన సిద్ధరామయ్య, ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడటం గమనార్హం.మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో డీసీసీ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాల పంపిణీలో వివక్ష జరుగుతోందన్న అంశంపై చర్చ జరిగింది. ముఖ్యంగా సిద్ధరామయ్య సన్నిహితుడు కేఎన్ రాజన్న ప్రాతినిధ్యం వహిస్తున్న మధుగిరి, డీకే శివకుమార్ మద్దతుదారుడైన హెచ్‌డీ రంగనాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కుణిగల్ నియోజకవర్గాల ప్రస్తావన వచ్చింది. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత కలహాల ఫలితమేమోనని వ్యాఖ్యానించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ.. అగ్నికి ఆజ్యం పోసే పనులు చేయవద్దని హితవు పలికారు. అయితే, పార్టీలో ‘అగ్గి’ ఉందని ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని అశోక్ ఎద్దేవా చేశారు.తాను కేవలం సామెత మాత్రమే చెప్పానని సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ, బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని వదల్లేదు. కాంగ్రెస్‌లో కొందరు నేతలు సీఎం అయ్యేందుకు ప్రత్యేక పూజలు, యాగాలు చేస్తున్నారని అశోక్ విమర్శించారు. దీనిపై సిద్ధరామయ్య తీవ్రంగా స్పందిస్తూ, తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని, 140 మంది ఎమ్మెల్యేలు తనతోనే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా తమ నేతలు రెచ్చిపోరని అన్నారు.ఈ క్రమంలో అశోక్ సూటిగా.. “మీరు నిజంగా పూర్తికాలం సీఎంగా ఉంటారా?” అని ప్రశ్నించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ, “వినండి.. ప్రజలు మమ్మల్ని ఐదేళ్లపాటు ఆశీర్వదించారు. పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిగా ఉంటాను” అని నిక్కచ్చిగా తేల్చిచెప్పారు. హోంమంత్రి పరమేశ్వర జోక్యం చేసుకుంటూ, ముఖ్యమంత్రే స్వయంగా చెప్పిన తర్వాత దీనిపై చర్చ అనవసరమన్నారు. దీంతో సిద్ధరామయ్య మరింత ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతూ, “మా ప్రభుత్వం స్థిరంగా ఉంది. 2023లో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు, 2028లోనూ మేమే మళ్లీ అధికారంలోకి వస్తాం” అని అన్నారు.బీజేపీపై విమర్శలు ఎక్కుపెడుతూ, “మీరు రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. ఎప్పుడైనా సొంత మెజారిటీతో వచ్చారా? ‘ఆపరేషన్ లోటస్’ ద్వారా దొడ్డిదారిన అధికారంలోకి వచ్చారు తప్ప, ప్రజలు మిమ్మల్ని ఎన్నడూ పూర్తిస్థాయిలో ఆశీర్వదించలేదు” అని విమర్శించారు. అసూయ, అసహనంతోనే బీజేపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని, తమ పార్టీలో అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని సిద్ధరామయ్య పేర్కొన్నారు.

# ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్, జీపీఎస్‌గా పనిచేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

రామ్మోహన్ నాయుడు, అదితి గజపతిరాజు వంటి యువ నాయకులం మిస్సైల్స్‌లా దూసుకుపోతున్నాం. మేం చరిత్ర సృష్టిస్తున్నాం” అని అన్నారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు.

**ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ జీఎంఆర్ అధినేత**

జీఎంఆర్ సంస్థల అధినేతను ‘ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ’గా అభివర్ణించిన లోకేశ్, ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. “శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు అవసరమా అని ఆనాడు కొందరు ఎగతాళి చేశారు. కానీ చంద్రబాబు గారి దూరదృష్టి వల్లే నేడు హైదరాబాద్‌కు రెండో విమానాశ్రయం అవసరం లేకుండా పోయింది. ఆ ఎయిర్‌పోర్ట్ తెలంగాణ జీడీపీలో 12 శాతం వాటాను అందిస్తోంది. విజన్ ఉన్న నాయకులను, విజన్ లేని వారు ఎప్పుడూ ఎగతాళి చేస్తారు” అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**మాన్సాస్ ట్రస్ట్ గొప్ప మనసు**

ఈ ప్రాజెక్టుకు మాన్సాస్ ట్రస్ట్ ఉచితంగా భూమిని అందించడాన్ని లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. “ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాన్సాస్ భూముల మ్యాప్‌తో ముందుకు వచ్చారు. ప్రపంచ స్థాయి సంస్థ వస్తే ఉచితంగా భూమి ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం రూపాయి అయినా తీసుకోవాలని నేను సూచించినా, వారు అంగీకరించలేదు. తమ రక్తంలోనే ఏవియేషన్ ఉందని, సంస్థకు మాన్సాస్ పేరు పెడితే చాలని గొప్ప మనసు చాటుకున్నారు. పూసపాటి వంశీయులు వేలాది ఎకరాలను ప్రజల కోసం దానం చేసిన గొప్ప చరిత్ర వారిది” అని అశోక్ గజపతిరాజు, అదితిలకు కృతజ్ఞతలు తెలిపారు.

**క్లస్టర్ విధానంతో 20 లక్షల ఉద్యోగాలు**

కూటమి ప్రభుత్వం ‘ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ’ విధానంతో పనిచేస్తుందని లోకేశ్ పునరుద్ఘాటించారు. “చైనా తరహాలో క్లస్టర్ ఆధారిత అభివృద్ధి నమూనాను ఏపీలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా క్లస్టర్లను అభివృద్ధి చేసి, విద్యను పరిశ్రమలతో అనుసంధానిస్తాం. తద్వారా రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం” అని వివరించారు.

99 పైసలకే భూములు ఇవ్వడం వల్లే విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు వచ్చాయని, రాబోయే 100 రోజుల్లో మరో రెండు పెద్ద ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని కేవలం 12 నెలల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పి. అశోక్ గజపతిరాజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హక్కును బలహీనపరుస్తున్నారు... కేంద్రం బిల్లును వెనక్కి తీసుకోవాలి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లోక్‌సభలో ‘వికసిత్ భారత్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025’ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఈ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లోక్‌సభలో రూల్ 72(1) కింద ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రియాంక తెలిపారు. “గత 20 ఏళ్లుగా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన చట్టాన్ని బలహీనపరిచే కొత్త బిల్లును మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం” అని ఆమె స్పష్టం చేశారు. కొత్త చట్టం ప్రకారం.. డిమాండ్ ఆధారిత నిధుల కేటాయింపు విధానాన్ని రద్దు చేసి, కేంద్రమే ముందుగా నిధులు నిర్ణయించేలా మార్పులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. దీనివల్ల గ్రామ సభల పాత్ర కూడా బలహీనపడుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

చాలా రాష్ట్రాలకు కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించడం వల్ల.. ఇప్పటికే జీఎస్టీ బకాయిల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ప్రియాంక ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ట్రెజరీ బెంచీల నుంచి ‘కుటుంబం’ గురించి ఒకరు వ్యాఖ్యానించగా.. “మహాత్మా గాంధీ నా కుటుంబ సభ్యుడు కాదు, కానీ నా కుటుంబ సభ్యుడి లాంటి వారు. దేశం మొత్తం అలాగే భావిస్తుంది” అని ఆమె గట్టిగా బదులిచ్చారు.

మరోవైపు, ఈ విమర్శలపై ప్రభుత్వ వర్గాలు స్పందిస్తూ.. ‘వికసిత్ భారత్ 2047’ లక్ష్యానికి అనుగుణంగానే ఈ బిల్లును రూపొందించినట్లు తెలిపాయి. డిమాండ్ ఆధారిత కేటాయింపుల వల్ల బడ్జెట్‌లో అనిశ్చితి ఏర్పడుతోందని, కొత్త విధానంతో పక్కా ప్రణాళికతో నిధులు కేటాయించడం సాధ్యమవుతుందని వివరించాయి. కాగా, 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఈ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. కేంద్రం కొత్త బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో మహాత్మా గాంధీ ఫొటోలతో నిరసన తెలిపారు.

## పరకామణిలో యంత్రాలు, ఏఐ వాడండి.. టీటీడీకి హైకోర్టు కీలక సూచన

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల శ్రీవారి హుండీ కానుకల లెక్కింపు కేంద్రమైన పరకామణిలో చోటుచేసుకునే దొంగతనాలను సాధారణమైనవిగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఇది కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన విషయమని అభిప్రాయపడింది.

పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను వెంటనే ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని హైకోర్టు పేర్కొంది. మానవ ప్రమేయాన్ని తగ్గించి, దాని స్థానంలో యంత్రాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతను వినియోగించాలని టీటీడీకి సూచించింది. చోరీలు జరుగుతున్నప్పటికీ ఇంకా పాత పద్ధతులనే అనుసరించడం సరికాదని వ్యాఖ్యానించింది.

అదే సమయంలో, కానుకల లెక్కింపులో సేవాభావంతో పాల్గొనే భక్తులను దొంగల్లా చూస్తూ, దుస్తులు లేకుండా తనిఖీలు చేయడం వంటివి సరికాదని హితవు పలికింది. వారిని అవమానించడం తగదని పేర్కొంది. ఈ పవిత్రమైన ప్రక్రియలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని కూడా స్పష్టం చేసింది. ఈ అంశంపై తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని ఇరుపక్షాల న్యాయవాదులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## కొత్త కానిస్టేబుళ్లకు అపాయింట్ మెంట్ లెటర్స్ అందజేసిన చంద్రబాబు, పవన్

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఎంపికైన 5,757 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం మంగళగిరిలో మంగళవారం జరిగింది. మంగళగిరి ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరై అభ్యర్థులకు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. “కానిస్టేబుల్ ఉద్యోగాలపై ఉన్న కేసులను అధిగమించి, నాలుగేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నియామకాలు పూర్తి చేశాం. మా ప్రభుత్వంలో ఉద్యోగాలు వస్తాయి… వేరే వాళ్లు వస్తే పోతాయి” అని అన్నారు. తన హయాంలో గతంలో 23 వేలకు పైగా పోలీస్ ఉద్యోగాలు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని గుర్తుచేశారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును ప్రస్తావించారు. “ఆనాడు వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని చెబితే నేను కూడా నమ్మాను. కానీ ఆయన్ను దారుణంగా హత్య చేశారు. అక్కడికి వెళ్లిన సీఐ ఉన్నతాధికారులకు వాస్తవాలు చెప్పలేదు. ఆ తర్వాత ‘నారాసుర రక్తచరిత్ర’ అంటూ నాపైనే ప్రచారం చేసి 2019లో గెలిచారు. ఆ రోజు పోలీసులు అప్రమత్తంగా ఉండి ఉంటే నేను ఓడిపోయేవాడిని కాదు” అని కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత కూడా పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన కానిస్టేబుళ్లకు ఈ నెల 22వ తేదీ నుంచి 9 నెలల పాటు శిక్షణ ప్రారంభం కానుంది.

## ఆమె గట్టిగా స్పందించడంతో వెనక్కి తగ్గారు

- మొదటి పేజి తరువాయి

హాజరుకాకపోవ డమే దీనికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడు అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన చంద్రబాబు, పలు రాజకీయ, పార్టీ అంశాలపై స్పందించారు.తిరుమల పరకామణి చోరీ కేసును సాధారణ దొంగతనంగా చూడటాన్ని హైకోర్టు తప్పుపట్టిందని గుర్తుచేశారు. ఇది భక్తుల మనోభావాలతో ముడిపడిన తీవ్రమైన విషయమన్నారు. అలాగే, పీపీపీ విధానంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను వైసీపీ ఎంపీలు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని, అయితే ఆమె గట్టిగా స్పందించడంతో వారు వెనక్కి తగ్గారని తెలిపారు. పీపీపీ విధానం ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైందని, దీనివల్ల పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు.

ఇదే సమయంలో పార్టీ సంస్థాగత అంశాలపైనా చంద్రబాబు దృష్టి సారించారు. టీడీపీ జిల్లా కమిటీల అధ్యక్ష పదవుల నియామకంపై త్రిసభ్య కమిటీలతో చర్చలు జరిపినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం ఉన్నందున, పార్టీలో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రస్తుతమున్న 28.4 శాతం నుంచి 30 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.రెండు రోజుల్లో జిల్లా అధ్యక్షుల జాబితాను ప్రకటిస్తామని, నెలాఖరులోగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలలకోసారి కమిటీల పనితీరును సమీక్షిస్తానని, పనిచేయని వారిని నిర్మొహమాటంగా తొలగిస్తానని హెచ్చరించారు. జనవరి నుంచి నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో పార్టీ క్యాలెండర్ ప్రకారం పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఏపీ ఆల్ టైమ్ రికార్డు... ఇది చారిత్రాత్మకం

ఆంధ్రప్రదేశ్‌లో 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా ఈ సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినట్టు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. డిసెంబర్ 16వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,96,854 మంది రైతుల నుంచి ఏకంగా 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. దీని విలువ సుమారు రూ.5,938.20 కోట్లు ఉంటుందని, రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతులకు మద్దతు ధర అందించడంలో ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే అత్యధిక భాగం చెల్లింపులు పూర్తి చేశామన్నారు. ఇప్పటివరకు 3,79,538 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.5,682.77 కోట్లు జమ చేసినట్టు వివరించారు. మిగిలి ఉన్న రూ.255.43 కోట్ల బకాయిలను కూడా తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెసింగ్‌లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తోందని తెలిపారు.ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని నాదెండ్ల మనోహర్ అన్నారు. సేకరణ కేంద్రాల్లో అవసరమైన గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లను సమృద్ధిగా అందుబాటులో ఉంచామన్నారు. రైతులు తమ ధాన్యం విక్రయించే క్రమంలో ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే తక్షణమే స్పందించేందుకు విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. 1967 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని, ప్రభుత్వ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం ఉన్నట్లయితే, 24 గంటల్లోనే మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా రైతుల సౌకర్యార్థం 3,500 ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను ఆశ్రయించి, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకుని నష్టపోవద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి, సరైన ప్రతిఫలం పొందాలని సూచించారు.

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

## 600 బిలియన్ డాలర్ల సంపదతో ఎలాన్ మస్క్ సరికొత్త చరిత్ర

టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. 600 బిలియన్ డాలర్ల నికర సంపదను సాధించిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం సోమవారం నాటికి ఆయన ఈ అరుదైన మైలురాయిని అధిగమించారు. ముఖ్యంగా ఆయనకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ ‘స్పేస్‌ఎక్స్’ త్వరలో పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలే ఈ భారీ పెరుగుదలకు కారణంగా నిలిచాయి.

స్పేస్‌ఎక్స్‌ను సుమారు 800 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో పబ్లిక్ లిస్టింగ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42 శాతం వాటా ఉంది. ఈ వాల్యుయేషన్ ప్రకారం ఒక్క స్పేస్‌ఎక్స్ నుంచే ఆయన సంపదకు 168 బిలియన్ డాలర్లు అదనంగా చేరతాయి. దీంతో సోమవారం నాటికి ఆయన మొత్తం సంపద 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ అంచనా వేసింది. గత అక్టోబర్‌లోనే మస్క్ 500 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే.మస్క్ సంపద పెరగడానికి టెస్లా, ఎక్స్‌ఏఐ కంపెనీలు కూడా దోహదం చేస్తున్నాయి. టెస్లాలో ఆయనకు 12 శాతం వాటా ఉండగా, ఈ ఏడాది ఆ కంపెనీ షేర్లు 13 శాతం పెరిగాయి. డ్రైవర్ సీటులో సేఫ్టీ మానిటర్ లేకుండా రోబోట్యాక్సీలను పరీక్షిస్తున్నామని మస్క్ ప్రకటించడంతో సోమవారం టెస్లా స్టాక్ దాదాపు 4 శాతం లాభపడింది. మరోవైపు మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ‘ఎక్స్‌ఏఐ’ కూడా 230 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో 15 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణకు చర్చలు జరుపుతోంది. ఈ పరిణామాలపై వ్యాఖ్యానించేందుకు మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఏఐ సంస్థలు వెంటనే స్పందించలేదని రాయిటర్స్ తెలిపింది.

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

శ్రీ పొట్టి శ్రీరాములు

తిరుపతి । నెల్లూరు । చిత్తూరు


## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాస్ రెడ్డి సీఐ బాధ్యతలు స్వీకరించారు



సంగం పెన్ పవర్ డిసెంబర్ 16.సంగం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన వేమారెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వి. శ్రీనివాసులు రెడ్డి నూతన సీఐగా సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సంతకం చేసి భాద్యతలు చేపట్టారు.ఎస్సైలు,కార్యాలయ సిబ్బంది నూతన సీఐ కి ఘన స్వాగతం పలికారు.?ఈ సందర్భంగా నూతన సీఐ వి. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా, అర్ధరాత్రులు గస్తీని ముమ్మరం చేసి, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రిస్తామని పేర్కొన్నారు.?అలాగే, జాతీయ రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని సీఐ శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమం లో సంగం ఎస్సై రాజేష్, ఏ ఎస్ పేట ఎస్సై సైదులు,సిబ్బంది పాల్గొన్నారు

## చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 16.విజయమే లక్ష్యంగా ఆడండి.. గెలవండి. క్రీడలలో గెలుపు ఓటములు సహజమే. ఓటమి గెలుపుకు సోపానం కావాలి. కూటమి ప్రభుత్వంలో క్రీడలకు ప్రోత్సాహం. క్లాస్ కు ఒక టీచర్ విధానంతో మంత్రి లోకేష్ విద్యా రంగంలో విన్నూత్న మార్పు తెచ్చారు.బుచ్చిరెడ్డి పాళెంలో వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిఎప్పుడూ నాలుగు గోడల మధ్య చదువులే కాకుండా విద్యార్థులను క్రీడల దిశగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన 69 వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వాలిబాల్ కోర్టులో బంతి ఎగురవేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల మధ్య పరస్పర సహకారం, కష్టపడే స్వభావం వుంటేనే వాలిబాల్ లాంటి క్రీడలో రాణించ గలుగుతారన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని, గెలిచినా, ఓడినా, ప్రయత్నాన్ని మాత్రం ఎప్పటికీ ఆపకూడదన్నారు. నెల్లూరు జిల్లా మీద నమ్మకంతో 12 జిల్లాల నుంచి వాలీబాల్ పోటీలకు పిల్లలను పంపిన వారి తల్లి తండ్రులను ఆమె అభినందించారు. బుచ్చిరెడ్డి పాళెంలో జరుగుతున్న రాష్ట స్థాయి పోటీలలో విజేతలై కడపలో జరిగే నేషనల్స్ లో ఎంపిక కావాలని క్రీడాకారులకు ఆమె ఆశ్వీరచనాలు అందచేశారుకూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సాహకాలు అందచేస్తుందన్నారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో క్లాస్ కు ఒక టీచర్ విధానం, పాఠశాలలో నాణ్యమైన భోజనం, నాణ్యమైన బ్యాగులు, స్టడీ కిట్ల గురించి వివరించారు. ఇటీవల రాష్ట వ్యాప్తంగా ప్రభుత్వం పాఠశాలలో నిర్వహించిన పిటిఎం గురించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తల్లి తండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం అవసరమన్న విషయాన్ని మంత్రి లోకేష్ గురించి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గురించి ఆమె తెలిపారు నెలల్లో రెండుసార్లు ప్రజా ప్రతినిధులు ఉధ్యయాలను సందర్శించి బోధన మరియు విద్యార్థుల స్థితిగతులను పర్యవేదించాలని కోరారు క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎస్ జి ఎఫ్ అధికారులు నిర్వహక్కులు కోర్సులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ఆమె అభిమానములు తెలిపారు క్రీడా మైదానాలలో సదుపాయాలు మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కమిషనర్ హనుమాన్ భాష సీఐ శ్రీనివాసులు రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి దువ్వూరు కళ్యాణ్ రెడ్డి టిడిపి పట్టణ గుత్తా శ్రీనివాసులు మాజీ పట్టణ అధ్యక్షులు ఎన్ వి శేషయ్య మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారుల



## తొట్టంబేడు తహశీల్ రూటే సెపరేటు!

### అధికార పార్టీ నాయకులకే దిక్కూ మొక్కూ లేదు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ 16 :తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్,మండల సర్వేయర్ మరియు ఆర్.ఐలు.....ఎవరికి వారు తలో దారిలో పయనిస్తున్నారు!తొట్టంబేడు మండల తహశీల్దార్ కార్యాలయంలో లంచాల కోసం పనులు పెండింగ్‌లో పెట్టి అర్జీ దారులను ముప్పుతిప్పలు పెడుతున్నట్లు కార్యాలయం వద్ద వేచియున్న ప్రజలను విచారిస్తే తెలిసిందిఇటు రైతులు కానీ, అటు రాజకీయ పార్టీ నాయకులు గాని కాళ్లు అరిగేలా తిరుగుతున్నా... నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారుఏదైనా సమాచారం కోసం తొట్టంబేడు తహశీల్ కార్యాలయానికి వెళ్ళాలనుకునే పాత్రికేయులు రాశి ఫలాలు చూసుకొని వెళుతున్నారు. ఎలా పడితే అలా వెళితే మాత్రం రాజపూజ్యం 0, అవమానం 14 అవుతుందని, తహశీల్దారు వారు గతంలో వ్యవహరించిన తీరును గుర్తు చేసుకొని హడలిపోతు న్నారు అటు పి.యం. అయినా, ఇటు సి.యం. అయినా తమను కలవడానికి




తమ దగ్గరకు వచ్చిన వారిని కూర్చోబెట్టి, తరువాతనే వారితో ముచ్చటిస్తారు.....తొట్టంబేడు తహశీల్దారు వారి కార్యాలయంలో మాత్రం స్థాయిని బట్టి కూర్చోబెట్టి మాట్లాడటం అనే గొప్ప అవ లక్షణాన్ని గతంలో చూశాము, ఇప్పుడు కూడా అదే తీరు అక్కడ దర్శనమివ్వడం సందర్శకులకు తీవ్రమైన ఆవేదనను కలిగిస్తోందినిరుపేద రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారికి అనుకూలంగా ఉండి కానుకలు సమర్పించిన వారి ఫైళ్ళు ముందుకు సాగుతున్నాయి.ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వాళ్ళు పొజిషన్ సర్టిఫికెట్లు డైరెక్ట్ గా కార్యాలయానికే వచ్చి తీసుకెళ్తున్నారు. నిరుపేదలు మాత్రం పొజిషన్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంతహశీల్దార్, డిప్యూటీ తహసీల్దార్,మండల సర్వేయర్ మరియు ఆర్.ఐ ల మధ్య సత్సంబంధాలు లేకపోవడంతో, ఒకరి మీద ఒకరు కుంటి సాకులు చెప్పుకుంటూ సమన్వయ లోపంతో పరిపాలన అస్తవ్యస్తంగా ఉంతొట్టంబేడు మండలం అంటేనే అవినీతి, లంచగొండితనం మరియు నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారఈ సంస్కృతిని రూపుమాపి నిజాయితీగా, నిష్పక్షపాతంగా ప్రజలకు పరిపాలన అందించే అధికారులను తొట్టంబేడు రెవెన్యూ కార్యాలయంలో నియమించేలా చూడాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై సిబ్బందికి శిక్షణ



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 16,పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని యూపీ ఎస్సీ కాకాతోపు యూపీఎస్సీ పాతపేట పరిధిలోని పల్స్ పోలి యో కార్యక్రమం గురించి బూత్ కోఆర్డినేటర్స్ మరియు వాలం టీర్లకు ట్రైనింగ్ ఇచ్చారు.ఇందులో అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఆయాలు ఏఎన్ఎం మరియు ఆశాలకు రూట్ సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారు.డిసెంబర్ 21వ తేదీ ఆదివారం జరుగు పల్స్ పోలియో కార్యక్రమమును జయప్రదం చేయాలని, జీరో టు 5 ఇయర్స్ లోపు పిల్లలకు రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయాలన్నారు.21వ తేదీ ఆదివారము ఉదయము 7గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలియో చుక్కలు బూత్ లో వేస్తారని మున్సిపాలిటీ పరిధిలో 25 పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేశామని,ఒక ట్రాన్సిస్ట్ పాయింట్ పలమనేరు బస్టాండ్ నందు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకుని పోలియో వ్యాధి లేని భారతదేశము సాధించాలని కోరారు. 26 బూతులలో 4786 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే21వ తేదీ తప్పిపోయిన పిల్లలకు 22,23 తేదీలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని ఈ కార్యక్రమంలో భారత పౌరులం దరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి అందరికీ తెలియజేసి పోలియో వ్యాధి లేని భారతదేశమును చేయాలని పిలుపునిచ్చారు

## 12 పాఠశాలల విద్యార్థులకు దుస్తులు పంపిణీ



నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 16:నాయుడుపేట రోటరీ క్లబ్,అమ్మ ఫౌండేషన్ సంయుక్తంగా మంగళవారం నాయుడుపేట పట్టణం లోని ఎల్ఐసాగరం వెస్ట్ కాంప్లెక్స్ పరిధిలోని 12 పాఠశాలల్లోని సుమారు 500 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆదవారం నాగూరుయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు స్కూల్ యూనిఫామ్ గా ప్రభుత్వం ఇచ్చిన దుస్తులు రోజువారీగా వాడుకుంటూ కొంతకాలానికి చిరిగి పోతూండడాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశామని తెలిపారు. నాయుడుపేట ఎంఈఓ, పాఠశాలల ఉపాధ్యాయులు చర్చించుకుని పేద పిల్లలు ఉన్న పాఠశాల వివరాలను తమ దృష్టికి తీసుకువస్తే వారందరికీ దుస్తులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.తాము ఇచ్చే దుస్తులు కేవలం రోజువారీ వాడకానికి మాత్రమే అని, స్కూల్ యూనిఫామ్ కాదని తెలియజేశారు.నాయుడుపేట ఎంఈఓ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు గతంలో ఇదేవిధంగా పేద విద్యార్థులకు బట్టలు ఇవ్వటం జరిగిందన్నారు.వారు సూచన మేరకు మరికొన్ని పేద విద్యార్థులు ఉండే పాఠశాలను గుర్తించి వారందరికీ బట్టలు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం,క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి, రోటరీ క్లబ్ కార్యదర్శి బట్ట సుబ్రహ్మణ్యం,అమ్మ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణవేణి,రోటరీ సభ్యులు,చంద్రశేఖర్,ఎన్ రామ్మోహన్,కె వి ప్రసాద్,కిరణ్ కుమార్,12 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ పర్యటన అనంతరం శ్రీకాళహస్తికి తిరిగి వచ్చిన

## విద్యార్థులు తమ ఆనందాన్ని పత్రికా సమావేశంలో పంచుకున్నారు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 16 :మా ప్రియతమ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవ వల్ల, మేము హైదరాబాద్‌లో జరిగిన,ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ ఇండియా టూర్ పర్యటనను ప్రత్యక్షంగా చూసే గొప్ప అవకాశం పొందాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ పాఠశాల పిల్లలకూ దక్కని ఈ అరుదైన గౌరవం, కేవలం మా ఎమ్మెల్యే చొరవ వల్లే మాకు దక్కింది. శ్రీకాళహస్తి నుంచి హైదరాబాద్‌కు మా కోసం మంచి రైలు వసతి కల్పించారు. అక్కడ మమ్మల్ని స్టార్ హోటల్‌లో ఉంచి, ఏ లోటూ లేకుండా చూసుకున్నారుఫుడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఎక్కడా రాజీ పడకుండా, ప్రతి రెండు మూడు గంటల కొకసారి మాకు మంచి భోజనం ఏర్పాట్లు చేశారు.మేము ఎక్కడున్నాం, ఏం చేస్తున్నాం, బాగా తింటున్నామా అని తెలుసుకో వడానికి మా ఎమ్మెల్యే ప్రత్యేకంగా పీటీ మాస్టర్‌ని మరియు ఇతర సిబ్బందిని మా వెంట పంపించి ప్రత్యేక పర్యవేక్షణ చేశారుమెస్సీ టూర్‌తో పాటు, చారిత్రక చార్మినార్ వంటి ఎన్నో అందమైన ప్రదేశాలను కూడా చూసే అవకాశం మాకు కల్పించారు.మా చిన్న జీవితంలో ఇంతటి అపూర్వమైన గౌరవాన్ని, మధురమైన జ్ఞాపకాలను అందించినందుకు, మా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వారి సతీమణికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాంమా జీవితాంతం... ఎమ్మెల్యే కల్పించిన ఈ అద్భుత అవకాశాన్ని, ఆయన గొప్ప చొరవను ఎప్పటికీ మర్చిపోము.ఏపీలోని 175 నియోజకవర్గాల్లో ఏ ప్రభుత్వ పాఠశాల పిల్లలకూ దక్కని ఈ అపూర్వ గౌరవాన్ని తమ పిల్లలకు కల్పించిన వారి తల్లిదండ్రులు ఎఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారుయువత భవిష్యత్తుకై నిబద్ధతతో కృషి చేస్తున్న



ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు,మరియు యువశక్తికి దిక్సూచిగా నిలుస్తున్న మంత్రి నారా లోకేష్, ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి మరియు మంత్రి లోకేష్ విద్యారంగంతో పాటు, క్రీడారంగాన్ని కూడా ఈ స్థాయిలో ప్రోత్సహించడం యువతకు నిరంతర స్ఫూర్తిని ఇస్తుందని కొనియాడారఇలాంటి యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు, విజన్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఒక విద్యావంతుడు,అభివృద్ధి పట్ల నిబద్ధత గల శాసనసభ్యులు ఉండటం తమ అదృష్టమని, క్రీడలు,విద్యారంగంలో మరియు అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తుందని తాము ఎంతో గర్వపడుతున్నామని తెలిపారు.

## రెండవసారి భారత్ గౌరవ అవార్డు అందుకున్న షేక్ అక్రమ్ ఆమెన్




శ్రీకాళహస్తి, పెన్ పవర్, డిసెంబర్ 16 :మహారాష్ట్ర స్టేట్ ఔరంగాబాద్ జిల్లాలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవార్డ్స్ ప్రధానోత్సవం నిర్వహించారు ఎగ్జామ్స్ కారణంగా అక్కడే కి వెళ్లలేని పరిస్థితులలో ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ తిరుపతి జిల్లా ఆఫీసుకు వచ్చి అవార్డు అందించడం జరిగినది, అందుకు గర్వపడుతున్నట్లు శ్రీకాళహస్తి వాసి షేక్ అక్రమ్ ఆమీన్ మాట్లాడుతూ వారు చేసిన ప్రజాసేవ. మానవ హక్కుల పై పోరాటం. పేదవారికి అందించే సేవలను గుర్తించి ప్రపంచ మానవహక్కుల మండలి .ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్,చేతుల మీదుగా అందించినట్లు తెలియజేశారు. కేవలం వారికి మాత్రమే కాదు తిరుపతి జిల్లాకే గర్వకారణం అని తెలియజేశారు. ప్రజాసేవకై ఎప్పుడు ఎవరికీ ఏ అవసరం ఉన్నా అందుబాటులో ఉంటారని ప్రజా సేవ కొరకు శ్రమిస్తారని భారత్ గౌరవ అవార్డు ప్రకటించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఆర్ అన్సారీ ,ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్, దక్షిణ భారత అధ్యక్షులు డాక్టర్ షేక్ షాజహాన్, కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమస్యాత్మక భూమిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 16,:గంగవరం మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీ,అంబేద్కర్ భవన్ వద్ద నున్న భూమిలో దేవాలయం నిర్మించాలని శ్రీలంక కాలనీ వాసులు ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కొంతమంది దళిత సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో సోమవారం ఇరువర్గాలు సంబంధిత గంగవరం తసిల్దార్ మరియు పలమనేరు ఆర్డీవో అధికారులతో బాటు జిల్లా కలెక్టరుకు సైతం పిర్యాదు చేసారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ సమస్యాత్మక భూమిని పరిశీలించి,నివేదిక ఇవ్వాలని ఇక్కడి అధికారులను ఆయన ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాలు మేరకు మంగళవారం పలమనేరు ఆర్డీవో భవాని ఆ స్థలాన్ని ఇరువర్గాల సమక్షంలో రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు.



సాధ్యమైనంత త్వరలో సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

## చోళ యంస్ జనరల్ ఇన్సూరెన్స్ బాధితుడుకి ప్రమాద

# బీమా చెక్కు అందజేత




శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 16 :ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, ఎగువవీధి బ్రాంచ్ ఆధ్వర్యంలో చోళ యంస్ జనరల్ ఇన్సూరెన్సు ద్వారా పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్సు క్లెయిమ్ ను విజయవంతంగా పరిష్కరించడంజరిగింది.చుక్కలనిడిగల్లి గ్రామానికి చెందిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యురాలు పి.రాధ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో పర్సనల్ యాక్సిడెంటల్ స్కీముకు ఎన్రోల్మెంట్ జరిగినది. ఇటీవల జరిగిన యాక్సిడెంట్లో పి రాధ మరణించడం జరిగినది. ఆమె నామినీ కి చోళ యంస్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు రూ.5,00,000/- విలువైన చెక్కును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ పి. ప్రకాష్ రత్న బాబు చేతుల మీదుగాచెక్కునుఅందజేయడం జరిగింది.ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ పి. ప్రకాష్ రత్న బాబు, చోళ యంస్ జనరల్ ఇన్సూరెన్సు మేనేజర్ యస్వంత్, బ్రాంచ్ మేనేజర్ యస్. బాల నరసింహం, ఇన్సూరెన్సు రిప్రెసెంటేటివ్స్ మరియు బ్రాంచ్ స్టాఫ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ పి. ప్రకాష్ రత్న బాబు మాట్లాడుతూ, ఈ బీమా మొత్తాన్ని చనిపోయిన పి.రాధ కుమార్తె భవిష్యత్ విద్యా మరియు కెరీర్ అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని,ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మరియు చోళ యంస్ జనరల్ ఇన్సూరెన్సు సంస్థలు వినియోగదారుల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉన్నాయని తెలియజేశారు.

## జాతీయ ఉపాధి హామీ వేతనాల చెల్లింపులో జాప్యాలపై పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి ప్రశ్న



తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 16మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాలపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. ప్రస్తుతం కూలీల వేతనాల కోసం ప్రత్యేక “గ్రీన్ చానల్” లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంపై ఆధారపడాల్సి వస్తోందని, దీని కారణంగా పేద గ్రామీణ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కార్మికుల వేతన భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రక్రియల నుంచి వేరుచేసి, కేంద్ర ప్రభుత్వం నేరుగా కూలీల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని తీసుకురావాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారుఈ ప్రశ్నకు సమాధానంగా గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేశ్ పాశ్వాన్ మాట్లాడుతూ, ఇప్పటికే జాతీయ ఎలక్ట్రానిక్ నిధుల నిర్వహణ వ్యవస్థ ద్వారా కూలీల వేతనాలను కేంద్ర ప్రభుత్వం నేరుగా బ్యాంకు లేదా పోస్టాఫీస్ ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా మధ్యవర్తి దశలు తొలగిపోయి, వేతనాల చెల్లింపులో పారదర్శకతతో పాటు వేగం కూడా పెరిగిందని చెప్పారు. అలాగే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో భాగంగా ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్ అమలు చేస్తున్నామని, దీనివల్ల వివిధ కారణాల వల్ల జరిగే చెల్లింపుల తిరస్కరణలు గణనీయంగా తగ్గాయని వివరించారుదేశవ్యాప్తంగా 2025 డిసెంబర్ 11 నాటికి 12.16 కోట్ల క్రియాశీల కూలీలలో 99.67 శాతం మందికి ఆధార్ సీడింగ్ పూర్తైందని, 99 శాతం మందికి పైగా కూలీలు నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో వేతనాలు పొందుతున్నారని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర స్థాయి పరిపాలనా జాప్యాల వల్ల కూలీలు నష్టపోకుండా ఉండేందుకు జాతీయ ఎలక్ట్రానిక్ నిధుల నిర్వహణ వ్యవస్థ ఇప్పటికే సమర్థవంతంగా పనిచేస్తోందని, నిధులను వివిధ స్థాయిల్లో నిల్వ చేయకుండా నేరుగా కూలీలకు వేతనాలు చెల్లించడాన్ని ఈ వ్యవస్థ నిర్ధారిస్తోందని మంత్రి తెలిపారు

# ఆల్ ఇండియా సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి

## తారకరామనగర్‌లో ఎర్రజెండా ఎగురవేసిన రాష్ట్ర నాయకులు బాలసుబ్రమణ్యం

తిరుపతి, పెన్ పవర్ డిసెంబరు 15విశాఖపట్నంలో ఈ నెల 30 నుంచి వచ్చే ఏడాది జనవరి 4 వరకు జరగనున్న ఆల్ ఇండియా సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి నగర పరిధిలోని తారకరామనగర్‌లో ఆల్ ఇండియా సిఐటియు మహాసభలకు మద్దతుగా ఎర్రజెండాను రాష్ట్ర అధ్యక్షులు బాలసుబ్రమణ్యం ఎగురవేశారరేణిగుంట మండలం కరకంబడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, గ్రామంలో పనిచేస్తున్న కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు, పంచాయతీ, ఆటో కార్మికులకు తక్షణమే భద్రత కల్పించాలని, పనికి తగిన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తే సిఐటియు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కలిసి కార్మికుల జీవనాధారంపై దాడి చేస్తున్నాయని విమర్శించారు. వెంటనే లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికుల పక్షాన ప్రభుత్వాలు పని చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పొట్టకొట్టే విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు పోరాటం చేస్తాయని స్పష్టం చేశారుఈ సందర్భంగా బిల్డింగ్ రంగం జిల్లా కార్యదర్శి మునిరాజ్ మాట్లాడుతూ, కరకంబడి పంచాయతీలో వలస కార్మికులు, బిల్డింగ్ కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీగా పని దొరకని పరిస్థితులు ఉన్నాయని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో లేబర్ కార్డుల ద్వారా ప్రమాదాల సమయంలో కార్మికులకు అండగా ఉండేదని, ఇప్పుడు వాటిని కూడా రద్దు చేసి కార్మికుల జీవనోపాధిని కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆరోపించారు. వెంటనే రోజువారీ కూలీ కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారప్రజానాట్యమండలి జిల్లా కార్యవర్గ సభ్యులు సెల్వరాజు మాట్లాడుతూ, ఈ నెల 30 నుంచి జనవరి 4 వరకు జరిగే ఆల్ ఇండియా సిఐటియు మహాసభలను కార్మికులంతా భాగస్వాములై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుశివానందం మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం చట్టంగా ఉన్నప్పటికీ అమలు జరగడం లేదని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకుండా మద్దతివ్వడం దురదృష్టకరమన్నారు. పనిగంటలు తగ్గిస్తూ సమాన వేతనం ఇవ్వకపోతే సిఐటియు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకురాలు దీప, బిల్డింగ్ వర్కర్స్ మండల కార్యదర్శి రాజశేఖర్, కరకంబడి సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శి సత్యశ్రీ, ఎన్.వి. శివానందం, సుశీలమ్మ, రేవతి, సోఫియా, గాయత్రీ, రఘు, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు



# లేఔట్లలోని ప్లాట్లను క్రమ బద్ధీకరణ చేసుకోవడానికి గొప్పఅవకాశం

## పి.కె.ఎమ్.యు.డా ఛైర్మన్ సురేష్ బాబు



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 16,లేవుట్లలోని ప్లాట్ల క్రమబద్ధీకరణకు గొప్ప అవకాశమని పి.కె.ఎమ్.ఉడా ఛైర్మన్ సురేష్ బాబు అన్నారు.మంగళవారం పట్టణ పురపాలక సంఘ కార్యాలయం నందు ఆయన ఆధ్వర్యములో పలమనేరు పరిధి లోని ఎల్.ఆర్.ఎస్ ు బి.పి.ఎస్.కు సంబంధించి మండల తహసిల్దార్,మండల డెవలప్మెంట్ ఆఫీసరు, మునిసిపల్ కమీషనర్ మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అన్ ఆథరైస్డ్ లేఔట్ లోని ప్లాట్ కొన్న ప్రతిఒక్కరూ క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. అదేవిధముగా (బి.పి.ఎస్) ద్వారా అనుమతి పొంది ఇంటిపన్ను పై ఉన్న దీర్ఘకాలిక అనధికార రుసుముల నుండి విముక్తి పొందాలని కోరారు.భవన నిర్మాణం అనుమతి పొందిన సమయములో మార్ట్ గేజ్ చేసిన స్థలాల విడుదల మరియు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేస్తామన్నారు. సమావేశంలోమునిసిపల్ కమీషనర్ రమణారెడ్డి,పలమనేరు మండల రెవిన్యూ అధికారి ఇన్బనాథన్, గంగవరం తహసీల్దార్ రేఖా,మునిసిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన ్,టిపిఓ ఇందిర,మునిసిపల్ కౌన్సిలర్లు,పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

## - ఏపీ కన్స్ట్రక్షన్స్ మజ్దూర్ సంఘ్



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్ 16 :ఎన్నికల ముందు తెలుగుదేశం,జనసేన పార్టీలు ఇచ్చిన హామీల మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.సుకుమార్, ప్రధాన కార్యదర్శి సి. ముని కుమార్ సోమవారం కార్మిక తనిఖీ అధికారి శ్రీమన్నారాయణకు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి చెంగల్ పట్టు ముని కుమార్ మాట్లాడుతూ ఈ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ రంగానికి చెందిన అన్ని విభాగాల కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు.కార్మికులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లుల సొమ్ము వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఒక డైరెక్టర్ పదవిని కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు,గత వైసిపి హయాంలో ఇసుక క్వారీలు ఆపేసి కార్మికులకు పనుల్లేకుండా చేశారన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ గత వైసిపి ప్రభుత్వం 1214 మెమో జారీ చేసిందని, ఫలితంగా లక్షలాది మంది నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు,ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వానికి భవన నిర్మాణ కార్మికులు ఓట్లు వేసి గెలిపించారని, 16 నెలలవుతున్నా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించి పెండింగ్ క్లైములు పరిష్కరించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో చిరంజీవి ఆచారి, కాలువ ప్రసాద్, రమేష్ ఆచారి, లక్ష్మణ్ రెడ్డి, మురళి, మణి నాయుడు, దొరబాబు, ప్రభు, సీత ముని, వాసు తదితరులు పాల్గొన్నారు.ల

## పెళ్లకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనికి చేసిన... డి.ఎస్.పి చెంచు బాబు

పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 16:డీఎస్పీ చెంచు బాబు మంగళవారం పెళ్ళకూరు పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన తెలియజేశారు. ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా వాహనం నడపాలని డ్రైవర్లకు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానా విధిస్తామని అనుకోకుండా కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించాలని కోరారు. రోడ్డు వారోత్సవాల్లో భాగంగా ప్రయాణికులు భద్రత, వాహనం నడిపేవారు భద్రత కొరకు తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. రూరల్ సీఐ సంగమేశ్వర రావుకు, ఎస్ ఐ నాగరాజుకు సూచనలు ఇవ్వడం జరిగింది



## రైతుల ధరల సంక్షోభంపై లోక్‌సభలో వైసీపీ ఎంపీ గురుమూర్తి అడ్జర్న్‌మెంట్ మోషన్




తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 16 రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ధరల సంక్షోభంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో అడ్జర్న్ మెంట్ మోషన్ నోటీసు ఇచ్చారు. వ్యవ సాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడం, కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ లేకపోవడం వలన దేశవ్యాప్తంగా రైతులు తీవ్రమైన ఆర్థిక నష్టాలలోకి నెట్టబడుతున్నారని ఆయన తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంట ఉత్పత్తి ఖర్చు కంటే కనీసం 50 శాతం అధికంగా కనీస మద్దతు ధర ఇవ్వాలన్న హామీ ఇప్పటికీ అమలుకాలేదని ఆయన విమర్శించారువిత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు, విద్యుత్, నీరు, రవాణా వంటి వ్యవసాయ వ్యయాలు విపరీతంగా పెరిగినప్పటికీ రైతులకు తగిన ధరలు దక్కడం లేదని ఈ నోటీసులో ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఆలస్యమైన చెల్లింపులు, మధ్యవర్తుల దోపిడీ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పత్తికి కనీస మద్దతు ధర రూ.8,110 ఉండగా మార్కెట్లో రూ.6 వేల నుంచి రూ.7 వేలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, టమోటా, అరటి వంటి పంటల ధరలు కిలోకు రూ.1 నుంచి రూ.2కే పడిపోయి రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారని తెలిపారఈ పరిస్థితులు కొనసాగితే వ్యవసాయం పూర్తిగా నిలదొక్కుకోలేని స్థితికి చేరుతుందని ఎంపీ హెచ్చరించారు. రైతులను ఆదుకోవడానికి, వారి జీవనాధారాన్ని రక్షించడానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు

## తిరుమల శ్రీ వారని దర్శించుకున్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .



తిరుపతి/ పెన్ పవర్/డిసెంబర్ 16:శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అంత్యంత ప్రతి ప్రాధాయమైన ధనుర్మాసం ఆరంభమైన సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం డాలర్స్ దివాకర్ రెడ్డి దర్శించుకున్నారుఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆలయం వెలుపల మీడియా తో మాట్లాడుతూ “దేవాలయాలలో అత్యంత ప్రధానమైన ఆలయ ధ్వజస్తంభాలకు ఉపయోగించే వృక్షాలను తిరుమల తిరుపతి దేవస్థానం వారు 100 ఎకరాలలో సాగు చేసి దేశ వ్యాప్తంగా పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో తిరుపతి నగరంలో మాస్టర్ రోడ్లను అభివృద్ధి చేయడం.తిరుమల తిరుపతి దేవస్థానం డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి దర్శనం కల్పించాలని బోర్డు మీటింగ్ లో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు

## తిరుపతి తిరుమల దేవస్థానం మెంబర్ మాజీ మంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన ఎం సుబ్బయ్య




శ్రీకాళహస్తి,పెన్ పవర్, డిసెంబర్ 16 :

పూజ్యులు మాన్యశ్రీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా శాఖ మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు.తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలుగా తిరుపతి తిరుమల దేవస్థానం మెంబర్ మాజీ కేంద్ర మంత్రివర్యుల పూజ్యులు పనబాక లక్ష్మీనీ నియమించిన శుభ సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు.ఏం సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు మరియు తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు.

# ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కారం వేదిక

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 16. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని 3 వ వార్డులో నిర్వహించినటువంట “ప్రశాంతమ్మ ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక “కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి . ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ గారు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి వార్డుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారని, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి, రోడ్లు, డ్రైనేజీ, ఇళ్ల స్థలాలు, కరెంటు స్తంభాలు, స్మశాన వాటిక, పింఛన్ల మంజూరు, అర్జీలను, స్వీకరించడం జరిగిందని,ఆ అర్జీలకు సంబంధించిన విషయాలను ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి , ఆ సమస్యలన్నీ కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, చైర్పర్సన్ తెలియజేశారు... బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని బాంబే హైవే రోడ్డుకి డ్రైనేజీ, రోడ్లు, అభివృద్ధికి 8 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు




చేయించినందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... ప్రతి వార్డులో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని, కాబట్టి ప్రతి వార్డులోని ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ తెలియజేశారు.... ప్రతి వార్డులోని కౌన్సిలర్లు, నాయ కు లు, అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల యొక్క సమస్యలను, తెలియజేశారు...ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు , వైస్ చైర్మన్ పఠాన్ నస్రిన్,3వ వార్డు కౌన్సిలర్ అందే పెంచల ప్రత్యూష 17వ వార్డు తాళ్ల వైష్ణవి క్లస్టర్ ఇన్చార్జి రామానాయుడు సుధాకర్ రెడ్డి బిజెపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు

# చిలకలూరిపేటలో తనిఖీ భయంతో స్వర్ణకారులు షాపులు మూసేశారు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 16: చిలకలూరిపేట: పట్టణంలో లీగల్ మెట్రాలజీ (తపాలా మరియు కొలతల) శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలకు రావడం కలకలం సృష్టించింది. తనిఖీలకు వచ్చిన అధికారులను చూసిన పట్టణంలోని బంగారు నగల దుకాణాల యజమానులు, షాపులు మూసివేసి ఉడాయించారు. దీంతో అధికారులు సైతం షాక్ అయ్యారుఎందుకు ఈ తనిఖీలుబంగారు దుకాణాలలో వినియోగించే తూనిక యంత్రాలు (త్రాసులు) సరిగా పనిచేస్తున్నాయా లేదా, వాటికి సరైన ధృవీకరణ ఉందా, కొలతల్లో లోపాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించేం దుకు లీగల్ మెట్రాలజీ శాఖ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మరియు బజార్లలోని బంగారు షాపుల వద్దకు వెళ్లేసరికి, ఒకటి కాదు రెండు కాదు, దాదాపు అన్ని ప్రధాన బంగారు దుకాణాలు మూసి ఉండటం కనిపించింది. తనిఖీ సమాచారం ముందే తెలుసుకున్న వ్యాపారులు, భారీ జరిమానాలు మరియు కేసులు తప్పించుకునేందుకు ముందుగానే షాపులను మూసివేసినట్లు తెలుస్తోంది.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# అటల్ మోడీ సుపరిపాలన బస్సు యాత్ర సభ

## బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవియన్ మాధవ్...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 16,వాజ్ పాయ్ విగ్రహావిష్కరణలో ముగ్గురు మం త్రులు పాల్గొనడం ఆనందంగా ఉందిసుపరిపాలన యాత్ర, సభల్లో కూటమి నేతలంతా ఉత్సాహంగా తరలి వస్తున్నారునేడు వాజ్ పాయ్ గురించి మాట్లాడుకునే గొప్ప సందర్భం ఇదిధర్మవరం నుంచి యాత్ర బయలుదేరింది.. ఈనెల 25 న అమరావతిలో అటల్ స్మృతి వనం ప్రారంభిస్తున్నాంస్వాతంత్ర సం గ్రామంలో పాల్గొని దేశం కోసం జైలుకు వెళ్లారుపెల్లి కూడా చేసు కోకుండా...దేశం కోసం తన జీవితం అంకితం అని ప్రకటించారు. కాంగ్రెస్ యేతర పార్టీలను కలుపుకుని కూటమిని ఏర్పాటు చేసిన వ్యక్తి వాజ్ పాయ్ భారత్ మాతాకి జై అని నినదించి, దేశం కోసం పని చేయాలని పిలుపునిచ్చారుకాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కావాలని తపన పడ్డారుశ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం చేసిన ఘటన ఆనాడు ంచలనం కలిగించిందిపార్లమెంట్ లో ఆయన తొలి ప్రసంగం చూసిన నెహ్రూ.. భావిభారత ప్రదాని వాజ్ పాయ్ అని కొనియాడారుమధుర నియోజకవర్గం నుంచి ఓడిపోయినా.. తనకు ఆనందాన్ని కలిగించిందని చెప్పారుదేశం కోసం పోరాటం చేసిన రాజా మహేంద్ర ప్రతాప్ సింగ్ అక్కడ పోటీ చేయడంతో.. వాజ్ పాయ్ అక్కడ నిలబడినా.. ప్రత్యర్ధి విజయం కోసం కృషి చేయం వాజ్ పాయ్ గొప్పతనానికి నిదర్శనం స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా వాజ్ పాయ్ పని తీరును అందరూ మెచ్చుకునేవారుగోవా ప్రాంతాన్ని విముక్తి చేయడం కోసం వాజ్ పాయ్ ఉద్యమం చేశారుగోవా ఛలో కార్యక్రమం పెడితే... 17 మంది పోలీసు కాల్పుల్లో చనిపోయారుగతి లేని పరిస్తితులలో 1961 లో నెహ్రూ గోవా విముక్తి కలిగించారుచైనా దురాక్రమణ చేసి కాశ్మీర్ వద్ద 28వేల చదరపు అడుగుల స్థలాన్ని ఆక్రమించారుదీనిపై వాజ్ పాయ్ పెద్ద ఎత్తున గళమెత్తితే... అక్కడ పంటలు పండవంటూ తేలిగ్గా నెహ్రూ సమాధానం ఇచ్చారు దీనిపై పార్లమెంట్ లో అనేక మంది వాజ్ పాయ్ కు మద్దతుగా నిలిచి... నెహ్రూపై ధ్వజమెత్తారువాజ్ పాయ్ మన దేశాన్ని మట్టి గడ్డగా చూడకూడదు.. దేశం కోసం జీవించాలి, లేదా మరణించాలని కవిత రూపంలో చెప్పారువాజ్ పాయ్ దేశంపై పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి.. అణు బాంబు శక్తిగా ఎదగాలని డిమాండ్ చేశారుఆనాడు కాంగ్రెస్, కమ్యూనిస్టులు వాజ్ పాయ్ ను అవమానించేలా మాట్లాడారుఅణుబాంబ్ ఉన్న దేశాలు మన వైపు తేలిగ్గా చూస్తాయని హెచ్చరించినా... కాంగ్రెస్ పట్టించుకోలేదువాజ్ పాయ్ 1998లో రెండో సారి ప్రధాని అయిన తర్వాత అణు పరీక్షలు విజయవంతం చేసి ప్రపంచ దేశాల సరసన మన దేశాన్ని ధైర్యంగా నింపారుమేము ముందుగా అణు బాంబులు వాడమంటూ సంతకాలు కూడా చేశారు ఆతర్వాత బిల్ క్లింటన్ మన దేశంలో పర్యటించారు. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ కు కూడా వచ్చి చంద్రబాబుతో భేటీ అయ్యారుఅమెరికా వంటి దేశాల మెడలు వంచే దౌత్యనీతి కలిగిన నేత వాజ్ పాయ్ శాంతి శాంతి అంటే కుదరదు... నీకు శక్తి కావాలని పిలుపునిచ్చారు. పాకిస్తాన్ కు స్నేహ హస్తం అందించి లాహో ర్ కు బస్సు యాత్ర చేపట్టారుకానీ పాకిస్తాన్ దుర్బుద్ధితో చేసిన పనికి కార్గిల్ వార్ తో గట్టిగా సమాదానం చెప్పారు1983 లో యన్టీఆర్ ప్రభుత్వాన్ని స్థాపించగా, ఆతర్వాత కుట్రతో ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టారువాజ్ పాయ్ ఆరోజు యన్టీఆర్ కు మద్దతుగా నిలిచి పార్లమెంట్ లో ఇందిరాగాంధీని నిలదీశారుజంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడంతో పాటు, బెంగుళూరులో టీడీపీ క్యాంపుకు అండగా నిలిచారు1985 లో యన్టీఆర్ మళ్లీ ప్రజాస్వామ్య బద్దంగా గెలుపొంది సీఎంగా పని చేశారునేషనల్ ఫ్రంట్ ను ఏర్పాటు చేయగా, యన్టీఆర్ ను ఛైర్మన్ ను చేశారుఇందిరా మరణం తర్వాత రెండు సీట్లే బీజేపీకి వచ్చినా.. ఎక్కడా అధైర్య పడలేదుమీరు ఇద్దరు, మీకు ఇద్దరు అంటూ వాజ్ పాయ్, అద్వానీనిలను హేళన చేసేవారు కమలం వికసిస్తుంది.. సూర్యుడు ఉదయిస్తాడు అంటూ అడుగులు ముందుకు వేశారు. 1996లో వాజపేయి తొలిసారిగా ప్రధాని అయ్యారు1998లో 182 సీట్లతో బీజేపీ విజయం సాధిస్తే.. అన్ని పార్టీలను కలిపి పాలన సాగించారు మమతా బెనర్జీ అలిగితే ఆమె ఇంటికి వెళ్లి ప్రధాని హోదాలో మాట్లాడారుఆమె తల్లిని కలిసి మాట్లాడి.. మమతాను ఒప్పించారు ఆ తర్వాత జయలలిత స్వార్ధ పూర్తి ఆలోచనలతో వాజ్ పాయ్ ప్రభుత్వానికి ఇబ్బంది వచ్చింది ఒక్క ఓటుతో ఓడిపోతానని తెలిసినా పదవి వద్దు విలువ ముఖ్యం అనుకున్నారుఒక్క ఓటు తేడాతో ఓడిపోయినా పదవి వదిలేశారుఆనాడు ఆయన చేసిన ప్రసంగం దేశం మొత్తం వాజ్ పాయ్ కు అండగా నిలిచింది. ఓటు చెల్లకపోయినా.. బాలయోగి రూలింగ్ ఇచ్చారుతప్పు తెలుసుకుని బాలయోగి స్పీకర్ గా క్షమాపణలు చెప్పారు... మంచే చేశావని వాజ్ పాయ్ వ్యాఖ్యానించారు ఆ తరువాత పూర్తి స్థాయిలో ప్రధానిగా వాజపేయి పని చేశారుపార్లమెంటులో మాట్లాడిన అంశాలను, ప్రధాని అయిన తర్వాత వాటిని నెరవేర్చారుజాతీయ రహదారుల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, పనికి ఆహార పధకం, సర్వశిక్ష అభియాన్, గ్యాస్ కనెక్షన్, టెలి కం కనెక్షన్ లకు వాజ్ పాయ్ ఆద్యుడుఅందరికీ విద్య ను అందించాలని వాజ్ పాయ్ నూతన విదానాలను అమలు చేశారుడిమాండ్ సప్లై విధానాల కింద గ్రామాల అభినవృద్ధికి నిధులు ఇచ్చారు నేడు గ్రామాలలో ఆ నిధులతోనే పనులు జరుగుతున్నాయి రహదారులు, ఐటీ, టెలికం, వంటి రంగాల్లో కనెక్టివిటి పెంచారు పొలిటకల్ కనెక్టివిటీ లో వాజ్ పాయ్ పాత్ర చాలా కీలకంచంద్రబాబు, వాజ్ పాయ్ మైత్రితో ఏపీ నాడు అభివృద్ది చెందిందినేడు మోడీ, చంద్రబాబుల సారధ్యంలో ఏపీ అభివృద్ది దిశగా పరుగులు పెడుతుం దిమోడీ 11 యేళ్ల పరిపాలనలో ఆయన చేసిన మంచి పనులను ప్రజలకు వివరిస్తున్నాంఈ కార్యక్రమం గురించి చంద్రబాబుకు చెప్పిన వెంటనే సంతోషం వ్యక్తం చేశారువెంటనే టెలి కాన్ఫరెన్స్ ద్వారా కూట మి పార్టీల నేతలంతా వాజ్ పాయ్ విగ్రహావిష్కరణలు, యాత్రల్లో పాల్గొనాలని ఆదేశాలు జారీ చేశారువాజ్ పాయ్ విగ్రహం ద్వారా ఆయా ప్రాంతాలలో పవన్ కళ్యాణ్ కూడా తమ పార్టీ నేతలకు పిలుపునిచ్చి మా కార్యక్రమంలో భాగస్వామ్యులను చేశారుఇదే స్ఫూర్తితో కూటమి పార్టీల నేతలంతా కలిసి రాష్ట్రం కోసం పని చేయాలి

## సిసి రోడ్లు, డ్రైన్లను ఎంతో ఖర్చుతో నిర్మాణం చేస్తున్నాముం..

### కమిషనర్ పులి శ్రీనివాసులు..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 16.గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ సమయంలో నిర్దేశిత ప్రమాణాల మేరకు క్యూరింగ్ జరిగేలా ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ ఏఈలు, డిఈఈలు, ఈఈలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సిసి రోడ్లు, డ్రైన్లను ఎంతో ఖర్చుతో నిర్మాణం చేస్తున్నామని, వాటిని నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ చేయకుంటే ప్రజాధనం వృధా అవుతుందన్నారు. కనుక పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత కల్గిన మెటీరియల్ వినియోగం, క్యూరింగ్ పై దృష్టి పెట్టాలన్నారు. నూతన రోడ్ల ప్రతిపాదనల్లో ఎండ్ టు ఎండ్ ఉండేలా చూడాలన్నారు. పనులు పూర్తైన వెంటనే తమ ఇన్స్పెక్షన్ అనంతరం బిల్లుల చెల్లింపు కోసం నిధి పోర్టల్లో అప్ లోడ్ చేయాలన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణ అనంతరం సదరు కాంట్రాక్టరే నిర్మాణ వ్యర్ధాలను తొలగించాలని స్పష్టం చేశారు. ఏఈల వారీగా అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ పొందినవి, ప్రారంభించినవి, ప్రారభించనవి వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని హెచ్ డీని ఆదేశించారు. అనంతరం త్రాగునీటి సరఫరాపై సమీక్షించి, ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫిర్యాదులు అందితే డిఈఈలు నేరుగా ప్రత్యక్ష పరిశీలన చేసి పరిష్కారం చేయాలన్నారు. నగరంలో నూతనంగా నిర్మాణం చేయనున్న రిజర్వాయర్లు, యూపిహెచ్ లకు ఈ నెల 21న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంఖుస్థాపన చేస్తారని, అందుకు స్థానిక ఎమ్మేల్యేలు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఈఈలను ఆదేశించారు.సమావేశంలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, విష్ణు, వేణు గోపాల్, అసిస్టెంట్ ఎగ్జామినర్ తిరుపతయ్య, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు

# సంక్షేమం.. సంస్కరణల ఆద్యుడు వాజ్‌పేయి

## మచిలీపట్నంలో అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (పెన్ పవర్ ) డిసెంబర్ 16:దేశంలో అనేక సంస్కరణలు తీసుకురావడంతో పాటుగా, సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసిన ఘనత అటల్ బీహారీ వాజ్ పేయి అన్న నందమూరి ధ్వయానిదేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలో నిర్వహించిన అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు. మూడు స్తంభాల సెంటర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి మంత్రి నారా లోకేశ్‌ను ఆహ్వానించార అనంతరం నిర్వహించిన బహిరంగ సభో మాట్లాడుతూ.. భారత రత్న, సంస్కరణల ధీశాలిగా పేరొందిన వాజ్‌పేయి విగ్రహం బందరులో ఏర్పాటు చేయడం సంతో షంగా ఉంది. ఒకప్పుడు అన్న ఎన్టీఆర్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకు న్నప్పుడు వాజ్ పేయి అండగా నిలిచారు. తర్వాత చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నపుడు తోడుగా నిలిచి దేశ అభివృద్ధికి తోడ్పాటు నందించారు. కూటమి పాలనలోనే రాష్ట్రం దేశం ఎప్పుడూ అభివృద్ధి బాటలో నడుస్తోంది. అందుకే ప్రజలు ఈ సారి ఏకంగా 94శాతం సీట్లు అందించి అండగా నిలిచారు. విప్లవాత్మక మార్పులతో రాష్ట్రాన్ని అభ్యున్నతి పథంలో నడిచేందుకు మద్దతు పలికారు. ప్రజల సహకారం కారణంగానే నేడు ప్రపంచ దేశాలతో భారత దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నాం. మరోవైపు ఏపీని కూడా ఇతర రాష్ట్రాల కంటే మెండుగా అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ




వ్యాప్తంగా ఉండే అనేక కంపెనీలను ఏపీకి తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి ఆదాయం సమకూర్చేందుకు కట్టుబడ పని చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సంక్షేమం.. సంస్కరణల ఆద్యుడు వాజ్‌పేయిమచిలీపట్నంలో అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్రదేశంలో అనేక సంస్కరణలు తీసుకురావడంతో పాటుగా, సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసిన ఘనత అటల్ బీహారీ వాజ్ పేయి అన్న నందమూరి ధ్వయానిదేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలో నిర్వహించిన అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు. మూడు స్తంభాల సెంటర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి మంత్రి నారా లోకేశ్‌ను ఆహ్వానించాం అనంతరం నిర్వహించిన బహిరంగ సభో మాట్లాడుతూ.. భారత రత్న, సంస్కరణల ధీశాలిగా పేరొందిన వాజ్‌పేయి విగ్రహం బందరులో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. ఒకప్పుడు అన్న ఎన్టీఆర్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు వాజ్ పేయి అండగా నిలిచారు. తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తోడుగా నిలిచి దేశ అభివృద్ధికి తోడ్పాటునందించారు.కూటమి పాలనలోనే రాష్ట్రం దేశం ఎప్పుడూ అభివృద్ధి బాటలో నడుస్తోంది. అందుకే ప్రజలు ఈ సారి ఏకంగా 94శాతం సీట్లు అందించి అండగా నిలిచారు. విప్లవాత్మక మార్పులతో రాష్ట్రాన్ని అభ్యున్నతి పథంలో నడిచేందుకు మద్దతు పలికారు. ప్రజల సహకారం కారణంగానే నేడు ప్రపంచ దేశాలతో భారత దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నాం. మరోవైపు ఏపీని కూడా ఇతర రాష్ట్రాల కంటే మెండుగా అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉండే అనేక కంపెనీలను ఏపీకి తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి ఆదాయం సమకూర్చేందుకు కట్టుబడ పని చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పల్నాడు ఐనాక్స్ థియేటర్ దగ్గర ఘనంగా వేడుకలు

## సనాతన ధర్మాన్ని, హైందవ ధర్మాన్ని కాపాడటానికి అందరూ కృషి చేయాలి

పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ 16:మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు పల్నాడు ఐనాక్స్ థియేటర్ వద్ద కారంపూడి మండల విశ్వహిందూ పరిషత్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా వారి శతజయిని ఉత్సవాలను పురస్కరించుకొని భారీ కేకును కట్ చేశారు. సనాతన ధర్మం హైందవ ధర్మం సాటి చెబుతూ తీసిన నందమూరి బాలకృష్ణ, బోయపాటి శీను కాంబినేషన్లో వచ్చిన అఖండ 2 సినిమా ను సుమారు 300 మంది మహిళలకు గణితి శివ నాగేశ్వరరావు (అమరయ్య) ఉచితంగా సినిమా టికెట్లు కొనుగోలు చేసి సినిమాను చూపించడం జరిగింది. ఈ సందర్భంగా అమరయ్య మాట్లాడుతూ మన హిందూ ధర్మం సనాతన ధర్మం ఎంత గొప్పదో తెలియజేస్తూ ఈ సినిమాను తీసిన నిర్మాతలకు డైరెక్టర్లకు ముఖ్యంగా హీరో నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి బాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు కొల్లిపర సుబ్బారావు, గణితి శివ నాగేశ్వరరావు, తుమ్మేపల్లి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు శెట్టి హనుమంతరావు, కజ్జం ఆంజనేయులు, శ్రీ లక్ష్మిచెన్నకేశవ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బడిగడుగుల లక్ష్మీనారాయణ,ఆటో ఫైనాన్స్ అధ్యక్షుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, సన్నిధి శ్రీనివాసరావు, భవిరిశెట్టి





రామారావు, వెంపటి రామాంజనేయులు, గర్రె రామారావు, పలిశెట్టి హనుమంతరావు, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, జక్క నరసింహారావు, కోనేటి నాగయ్య, మేడతి బజారు, పల్ల చందు, షిరిడి సాయిబాబా ఆలయ పూజారి బుక్కం పట్న దిలీప్ కుమార్ చార్యులు, ఆర్యవైశ్య మహిళలు, కాపు సంఘం మహిళలు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

హడావుడి ఎక్కువ ప్రాధాన్యత తక్కువ జగన్మోహన్ రెడ్డి

## హయాంలో జరిగింది..రాచకొండ లక్ష్మయ్య..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 16.:జగన్మోహన్ రెడ్డి హయాంలో గట్టిగా 200 అంబులెన్స్ లు ప్రారంభించి బెజవాడ బెంజ్ సర్కిల్ లో ర్యాలీ చేసి, రోజంతా హడావుడి చేశారు.అదే రోజు ఆ అంబులెన్స్ లు ఆగిపోతే తోసుకువెళ్ళారు. మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి హయాంలో వరదలు తుఫాన్లు వస్తే కనీసం స్పందించకుండా ఇలా ఒక యానిమేటెడ్ ఫోటో వదిలి మమ అనిపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికట్ చేస్తే నిన్నో మొన్నో ప్రెస్మీట్ లో మేం చేసింది చెప్పుకోలేక పోయి ఓడిపోయాం అని మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి బిక్కమొహం పెట్టుకుని మరీ చెప్పాడు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుల్ని ఎవరిని అరెస్టు చేద్దామా దోచుకోవడానికి అక్కడ ఉన్నది ఎత్తుకోవటానికి దోచుకో వటానికి దాచుకోవటానికి ఐదు సంవత్సరాలు సరిపోయింది పరిపాలన చేయటానికి టైం లేదు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి ఓడిపోయేంతవరకు అరాచకం అత్యకాండము మానభం గాలు హత్యలు దోపిడీలు అనేక రకాలుగా ప్రజలని భయభ్రాం తులకు గురిచేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు చేసింది చెప్పలేకపోయాం మీకు దమ్ము ధైర్యం ఉంటే జగన్మోహన్ రెడ్డి ఏమి అభివృద్ధి చేశావు సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు చేశావు చెప్పగలిగే దమ్ము మీకు ఉందా అని జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మయ్య సవాల్ చేశారు ఈరోజు మెడికల్ కాలేజీలు ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారని ప్రజలని మోసం చేయడానికి కొత్త నాటకం ఆడుతున్నారు వైసీపీ పార్టీలో ఏ నాయకుడైనా సరే మేము పెట్టినది గతంలో పి పి పి మేము పెట్టలేదని చెప్పే ధైర్యం మీకు ఉందా??ఈరోజు దమ్మున్న నాయకుడులోకేష్ మొన్నా, నిన్నా అమెరికా లో పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్ట్ లని కలిశాడు వీళ్ళల్లో కొంతమంది ఆల్రెడీ పెద్ద పెద్ద ఇన్వెస్ట్మెంట్స్ చేశారు.ఫేస్బుక్ , %శ% లో ఎన్నికలముందు యక్టివ్ గా పనిచేసిన వాళ్ళల్లో కనీసం లో కనీసం 10% మెంబర్స్ కూడా ఇంత పెద్ద డవలప్మెంట్ ని కన్సిడర్ కూడా చేయలేదు. ఎందుకంటారు మళ్ళీ రేపు "మేం చేసింది చెప్పుకోలేక పోయి ఓడిపోయాం అని బిక్కమొహం వేసుకోకూడదు కదా దాదాపు రెండేళ్లు అవుతుంది కదా. కనీసం సమీక్షించుకోవాలి కదా ?? మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు రాష్ట్రంలో నువ్వు ఒక తట్టమట్టి కూడా వేయలేని పరిస్థితిలో ఉండవు ప్రజల్లోకి రావాలంటే పరదాలు కట్టుకొని బాకెట్లు కట్టుకొని చెట్లు నరుకొని రావాలి ఇయ్యాల దమ్మున్న నాయకుడు అభివృద్ధి చేయగలిగిన నాయకుడు భావితరాల భవిష్యత్తు కాపాడగలిగిన నాయకుడు ప్రజల్లో ప్రజల మధ్య ఉంటున్నాడు రోడ్లు సైడు కాలువలు వాగులు వంకలు ప్రతి ఒక్కటి అభివృద్ధి పరుస్తున్నారు సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు

గుంటూరు నగర అభివృద్ధి పై అంబటి రాంబాబు

## అండ్ కో దుష్ప్రచారం మానాలి

..ఎమ్మెల్యే గళ్ళా మాధవి..



పెన్ పవర్, గుంటూరు, డిసంబర్, 16.ప్రజలు మిమ్మల్ని సత్తెనపల్లిలో ఫుట్ బాల్ లాగా తంతే గుంటూరులో వచ్చి పడిన మీరు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను విమర్శించటం హాస్యాస్పదంతమ అభివృద్ధి వైసీపీ గుండెల్లో డైనమైట్‌లాగా, ప్రజల గుండెల్లో డైమండ్ లాగా నిలిచాయన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవిగుంటూరు నగరంలో నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) అంశం పై అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి %డ% వైసీపీ నేతలు కావాలనే దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబును ప్రజలు మిమ్మల్ని సత్తెనపల్లిలో ఫుట్ బాల్ లాగా తంతే గుంటూరులో వచ్చి పడి, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను విమర్శించటం చూసి అంబటి రాంబాబు రాజకీయ మనుగడ కోసం ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద మూడురోజుల క్రితం అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, డైమండ్ బాబు వంటి వైసిపి నేతలు మా మీద బురద జల్లి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఏం చేశారో ప్రజలు చూసే వారిని 11 సీట్లకే పరిమితం చేసారని, కానీ తాము ఒకటిన్నర సంవత్సరంలోనే అభివృద్ధిలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.గుంటూరు నగరంలో ఉన్న ఎమ్మెల్యేలు డమ్మీలు అని అంబటి విమర్శించారని, కానీ తాము అభివృద్ధి డైనమైట్‌లాగా మీ గుండెల్లో ప్రజల గుండెల్లో డైమండ్ లాగానిలిచామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. మేము మొదటి సారి ఎంపీ,ఎమ్మెల్యే,మేయర్ గా 18 నెలల్లో చేసిన అభివృద్ధి ఎంత, మీరు 5 ఏళ్లలో ఏమి చేశారో అంబటి రాంబాబు సూటిగా చెప్పాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.ఇది ఫ్లైఓవర్ కాదుఆర్‌ఓబి. ఫ్లైఓవర్, ఆర్‌ఓబి మధ్య తేడా తెలియకుండా మాట్లాడటం బాధాకరం అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంపై అంబటి హేళనగా మాట్లాడటం అవగాహన లోపమేనని పేర్కొన్నారు. డ్రైయిన్లు, రోడ్ల విస్తరణ వంటి అంశాల్లోనూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్తున్నామని, ప్రతి నిర్ణయానికి ముందు అధికారులతో సమీక్షలు, ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని చెప్పారు.కేంద్రమంత్రి %డ% ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రతి వారం గుంటూరులోనే ఉండి సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి సమయంలో కొంత అసౌకర్యం తప్పదు. కానీ పెద్ద ప్రయోజనం కోసం ప్రజలు సహకరించాలి. కూటమి ప్రభుత్వం ప్రజా సేవకే అంకితం. దుష్ప్రచారాలతో కాదు%శౌ% అభివృద్ధితోనే మేము ముందుకెళ్తాం అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు

# వైసీపీ నాయకులందరూ ఊడగొట్టిన నాగళ్ళలా ప్రవర్తిస్తున్నారు: గాదె



పెన్ పవర్, గుంటూరు, డిసంబర్, 16.:ఈరోజు లాడ్జి సెంటర్లో ఉన్న జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పత్రికా సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి ఒక పక్కన అభివృద్ధిని మరోపక్క సంక్షేమాన్ని సమపాళ్లల్లో చేస్తూ ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నారు. గత ప్రభుత్వం నాశనం చేసిన వ్యవస్థలన్నిటిని పునరుద్ధరింప చేస్తూ రాష్ట్రా న్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఇది చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు వారి సహజ లక్షణమైన అడ్డదిడ్డమైన ప్రేలాపాలను పేలు తున్నారు. గత ఎన్నికలలో గుంటూరు పార్లమెంటు నుండి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ , గెలిచిన మొదటి రోజు నుంచి కూడా పార్లమెంటరీ నియోజకవర్గం అభివృద్ధి చేయాలనే దానిమీద పూర్తి దృష్టి సారించారని అన్నారు. గుంటూరు నగర వ్యాప్తంగా పలు రైల్వే ఓవర్ బ్రిడ్జిలను తీసుకొని వచ్చి, గుంటూరు నగరంలో పెరిగిపోయిన ట్రాఫిక్ కు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేస్తున్నారు. అదేవిధంగా పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. అభివృద్ధి ఏంటో తెలియని వైసిపి నాయకులు ఆయన మీద ఇటీవల నిరాధారమైన ఆరోపణలు చేయటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇటీవల వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు పెమ్మసాని చంద్రశేఖర్ మీద చేసిన వ్యాఖ్యల ఉద్దేశపూర్వకంగా చేసినవే అని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఆయన పదేపదే అహంకారం అహంకారం అనే పదం వాడటం అందరూ చూశారని, అసలు అహంకారం అంటే ఎవరిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. అహంకార పూరితంగా ప్రవర్తించడం వలన గత ఎన్నికలలో వైసీపీ నాయకులను అంబటి రాంబాబుతో సహా అందరిని ఇంట్లో కూర్చోబెట్టరని అన్నారు. అలా చేసినప్పటికీ ఇప్పటికీ వైసిపి నాయకులకు బుద్ధి రాలేదని, అంబటి రాంబాబు కి రోజు ఎవరో ఒకరి చేత తిట్టించుకుంటే గాని ఆయనకు నిద్ర పట్టదని అన్నారు. ఎవరైనా ఆయనను తిట్టిన విషయాన్ని చూసి గాని ఆయన నిద్రపోరని, అలా తిట్టించుకుంటేనే తమ అస్తిత్వం ఉంటుందని భావించే నాయకులు అంబటి రాంబాబు అని అన్నారు. అంబటి రాంబాబు మాట్లాడే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించుకొని మాట్లాడితే మంచిదని హితవ్ పలికారు. పార్టీలతో సంబంధం లేకుండా ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకులలో అంబటి రాంబాబు కూడా సీనియర్ పొలిటిషన్ అని, అలాంటి వ్యక్తి ఇలా దిగజారి మాట్లాడడం సబబు కాదని అన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన రాంబాబు కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, కేంద్ర మంత్రి ను ఉద్దేశించి గుంటూరుకు పట్టిన శని అని చేసిన వ్యాఖ్యలు చూస్తుంటేనే మరి రాజకీయ విధానం ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు నగరంలో అనేక బ్రిడ్జిలను నిర్మించడమే కాకుండా, కోస్తా లోనే ఎంతోమందికి సేవలందిస్తున్న గుంటూరు జనరల్ హాస్పిటల్ ను ఈరోజు ఆయన తీర్చిదిద్దిన విధానం ఆయనకున్న నిబద్ధతను చిత్తశు ద్ధిని తెలియజేస్తుందని అన్నారు. ఈ రోజున గుంటూరు జనరల్ హాస్పిటల్ లో ప్రభుత్వ నిధులతో పాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబి లిటీ నిధులను కూడా తెచ్చి అనేక బ్లాకులను నిర్మిస్తూ ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు తలమానికంగా నిలిచే విధంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అవన్నీ చూసి అంబటి రాంబాబు మాట్లాడితే బాగుంటుందని అన్నారు. గత ఎన్నికలలో పట్టిన శని ని రాష్ట్ర ప్రజలందరూ 2024 లో వదిలించుకున్న విషయం మర్చిపో యావా అంబటి అని ప్రశ్నించారు. తాము కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడగలమని, కానీ మా నాయకుడు పవన్ కళ్యాణ్ నోరు జార వద్దు అన్నారని, అదే మీ నాయకుడైతే ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడమని వాళ్లే స్క్రిప్ట్ రాసి పంపిన విధానాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూశారని అన్నారు. అందువలనే తాము ఎంతో సహనంతో ఓపికతో మాట్లాడు తున్నామని లేని పరిస్థితుల్లో వేరే విధంగా మాట్లాడే వాళ్ళమని అన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన నువ్వు అసెంబ్లీ సాక్షిగా మంత్రినీ అయినంత మాత్రాన నాకు అన్నీ తెలి యాలా, నేనేమైనా ఇంజనీర్ నా అనే నువ్వు మాట్లాడిన తీరు నీ అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ఇకమీదట మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని, కాదని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే పర్యవసానాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించారు. కావున రాష్ట్ర ప్రజలు అందరూ కూడా ఈ విషయాలు గమనించాలని, ఎవరో కూడా వైసీపీ నాయకులను పట్టించుకునే పరిస్థితిలో లేరని అన్నారు. రాబోయే రోజులలో జనసేన పార్టీని, అదేవిధంగా కూటమి ప్రభుత్వాన్ని ఇదే విధంగా ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శిలు చట్టాల త్రినాథ్, సిరిగిరి శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్,జనసేన నాయకులు ఎడ్ల వెంకటేశ్వరరావు, లింగేశ్వరరావు,హుస్సేన్, తిరుమల శెట్టి సుబ్బారావు మరియు తదితరులు పాల్గొన్నారు

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

రూ. 5.55 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 16: చిలకలూరిపేట : పల్నాడు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, నరసరావుపేట డి.ఎస్.పి. ఎం. హనుమంతురావు పర్యవేక్షణలో చిలకలూరిపేట పట్టణ పోలీసులు ఒక అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠా అరెస్టుకు సంబంధించిన వివరాలను డి.ఎస్.పి. హనుమంతురావు విలేకరుల సమావేశంలో తెలియజేశారుచిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 370/2025 కింద కేసు నమోదైన భైరా సుజాత ఇంటి దొంగతనంలో ఈ ముఠా నిందితులుగా ఉన్నారు. ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తం ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను చిలకలూరి పేటలోని గుర్రాల చావిడి, వేలూరు డొంకలో పాత బాలాజి సినిమా హాల్ దగ్గర డిసెంబర్ 15, 2025 మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో నూర్ హసన్ (ఏ1), నోసద్ (ఏ2 ), మిన్నా యామిన్ (ఏ3), అబ్దుల్ గఫ్ఫార్ (ఏ4), మరియు సాహుల్ ఏ సాహుల్ జబ్బార్ (ఏ5) ఉన్నారు. ఏ5 అయిన సాహుల్ ఏ సాహుల్ జబ్బార్, ఏ2 అల్లుడు. ఇతను చిలకలూరిపేట టౌన్‌లో వెల్డింగ్ పనులు చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. పలాస కోర్టులో వాయిదాలు ఉండటం వల్ల ఏ1 మరియు ఏ2లు చిలకలూరి పేటకు వచ్చి, ఏ5 , వద్ద బస చేసి, ఏ2, ఏ3 లను రప్పించుకుని ఈ దొంగతనానికి పాల్పడ్డారు. నవంబర్ 28, 2025 అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో పిర్యాది ఇంటి తాళాలు పగులగొట్టి, బీరువా తాళాలు పగులగొట్టి సుమారు 21 సవర్ల బంగారు వస్తువులు, 10 వాచీలు, రెండు వెండి చైన్లు, మరియు రూ. 1,00,000/- నగదుతో సహా మొత్తం రూ. 5,55,000/- విలువైన సొత్తును దొంగిలించారు. ఈ దొంగల ముఠాపై హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాలలో కేసులు నమోదై ఉన్నాయని డి.ఎస్.పి. తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల నుండి దొంగిలించబడిన వస్తువులు మరియు నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్, స్క్రూడ్రైవర్, హ్యాండ్ గ్లాస్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో ముఖ్యపాత్ర వహించిన చిలకలూరిపేట అర్బన్ సీఐ పి. రమేష్ , ఎస్సై హజరత్తయ్య, సిబ్బంది వై. శ్రీనివాస్,ఎస్. వేణు కుమార్,వి. హరీష్,కె. శ్రీరాములు,వి. నారాయణ రావు, జి. జాన్ బాబు, కె. శివ కృష్ణ,షేక్ జాన్ బాషా మరియు ఇతర సిబ్బందిని డి.ఎస్.పి. అభినందించారు.

## గంజాయి సేవిస్తూ ఉన్న ఐదుగురు యువకులను అదుపు లోకి తీసుకున్న పాత గుంటూరు పోలీసులు...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 16.గుంటూరు జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో పాత నేరస్తులపై నిఘా పెట్టి, ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జారీ చేశారు.
ఎస్పీ ఆదేశాల మేరకు ఈస్ట్ డి.ఎస్పి అబ్దుల్ అజీజ్ ని పర్యవేక్షణ లో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సీఐ వెంకట ప్రసాద్ తన పరిధిలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కేసుల్లో నిందితులుగా ఉన్న గంజాయి అమ్మే వారి పై నిఘా పెట్టి, వారి కదలికలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ఎవరైనా గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించి అరెస్ట్ చేస్తున్నారు.దీనిలో భాగంగా పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్, అబుల్ బాబా మసీదు ఎదురుగాగల ఖాళీ ప్రదేశము లో గంజాయి సేవిస్తూ ఉన్నారు అని రాబడిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించి ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 20 గ్రాముల గంజాయిని మరియు 4 గ్రాముల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలు.శీలం వెంకటేష్. మానాన్నగారి పేరు గోపికృష్ణ. వయస్సు 26 సం.లు. కులం. యాదవ నివాసం. గొలుసు కొండల రావు నగర్ 1వ లైను, పాత గుంటూరు, గుంటూరు టౌన్. 2) చింకా వెంకట శివప్రసాద్. నాతండ్రి పేరు శ్రీనివాసరావు. వయస్సు. 25 సం.లు. కులం యాదవ, నివాసము నాగలక్ష్మి నగర్, సుద్దపల్లి డొంక, పాతగుంటూరు, గుంటూరు టౌన్. 3) గాలి పవన్ కుమార్, తండ్రి పేరు అర్జున్ రావు. వ. 24 సం.లు. కులం గౌడ. నేను గుంటూరు టౌన్, పాత గుంటూరు, బాలాజీ నగర్ 9వ లైన్ లో నివాసము 4) షేక్ రియాజ్ తండ్రి పేరు సుభాని. వయస్సు 20 సం.లు. కులము/ముస్లిం. నేను గుంటూరు టౌన్, అజ్మీర్ హొటల్ ఎదురుగా గల అహమద్ నగర్, 1 లైన్ లో నివాసం, 5) మొహమ్మద్ హస్సేన్ ఖాన్, తండ్రి పేరు మహబూబ్ ఖాన్. వయసు 27 సం.లు. కులము. ముస్లిం. నేను గుంటూరు టౌన్, పాతగుంటూరు, సుద్దపల్లి డొంక, ప్రగతి నగర్ 11 లైన్ లో నివాసము అనే ఐదుగురు యువకులు స్నేహితులుగా ఉంటూ గంజాయి త్రాగడానికి అలవాటు పడి, గుంటూరు వస్త్ర నగర్ వద్ద ఉంటున్న బెంజిమేన్ హౌసింగ్ బోర్డు కాలని వద్ద గల ఆదర్శ్ నగర్ వద్ద ఉండే ప్రవీణ్ మరియు పాత గుంటూరు కి చెందిన చందు అనే వారి గాంజా కనుగోలు చేసి సేవిస్తూ ఉన్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, మరొసారి గంజాయి సేవిస్తూ సేవిస్తే వారి పై కఠిన చర్యలుతీసుకుంటామని ఈస్ట్ స్ డిఎస్పి అయిన అబ్దుల్ అజీజ్ తెలిపారు. గుంటూరు జిల్లా ఈస్ట్ సబ్ డివిజన్ లో గంజాయి మహమ్మారిని కూకటివేళ్ళతో పెకలించి, నిర్మూలించడానికి పటిష్ట ప్రణాళికలు రూపొందించామని, పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక పోలీస్ బృందాలను నియమించి, ఈగల్ టీం వారితో సమన్వయం చేసుకుంటూ గంజాయి విక్రయం, వినియోగం మరియు సరఫరా చేసే వారిని కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గంజాయి కేసుల్లోని పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారి కదలికలు, వారు చేసే పనులు, వారి జీవన విధానం, వ్యవహార శైలి వంటివి పరిశీలిస్తూ ఎక్కడైనా ఏవైనా అనుమానాస్పద విషయాలు వారిలో కనిపిస్తే వెంటనే వారిని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము.తరచుగా గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం మరియు నూతన పిట్ ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కూడా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.అదే విధము గా తల్లిదండ్రులు తమ పిల్లలు ఎం చేస్తున్నారు అని నిఘా ఉంచాలి అని, వారు గంజాయి సేవిస్తూ ఉంటె, వెంటనే పోలీస్ స్టేషన్ నందు తెలియచేయాలి అని తెలిపారు.పై కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన గుంటూరు ఈస్ట్ డి.ఎస్పి అబ్దుల్ అజీజ్ ని, పాత గుంటూరు సిఐ వెంకట ప్రసాద్ ని, ఎస్ఐ రెహమాన్ ని మరియు సిబ్బంది మోహన్, నూరుద్దీన్, రామరావు లను గుంటూరు జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, అభినందించినారు


అగ్ని ప్రమాదస్తులకు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 16:
అగ్నిప్రమాదస్తులకు కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు చేయూతనిచ్చారుసోమవారం రాత్రి బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం ప్యారలి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదస్తులకు రెడ్ క్రాస్ సొసైటీ వారు తాత్కాలిక గుడారానికి తార్పల్లిన్ పట్టాను, వంట సామాగ్రి నీ, మిత్రుడు బొంత శామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో దుస్తులను, నిత్యవసర సరుకులు, కూరగాయలు అందించామని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా చైర్మన్ బట్టు గారి సలహా మేరకు, త్యాగరాజ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులతోపాటు కర్లపాలెం అంబేద్కర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు మందపాటి పరమానంద కుమార్, మానవతా శాఖ సభ్యులు సోమ రౌతు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జిల్లా కలెక్టర్ జన్మదిన వేడుకలు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 16:బాపట్ల జిల్లా ను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను కర్లపాలెంలో కర్లపాలెం మానవతా శాఖ యాజల్లో ఉన్న అక్కి రాజు దిబ్బ కాలనఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మడసాని బాలాజీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆహార పదార్థాలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తూ కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవతా శాఖ సభ్యులైన బాలాజీ మాట్లాడుతూ నిరుపేదలకు చేయూత ఇవ్వటానికి తన వంతు తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమారెడ్డి రామారావు , ఎండి మొహిద్దిన్ బేగ్మానవతా శాఖ మండల అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, కార్యదర్శి పరమానంద కుమార్, కోశాధికారి లలిత బాబుడైరెక్టర్ ఇన కొల్లు పోలీసు రావు, ఆట్ల బాలాజీ రెడ్డి, నందిపాటి సునీల్ శ్రీరామ్, కామేశ్వరరావు,ఎం జీవన్ జ్యోతి ఫలప్రోలు ఆంజనేయులు ఎం మంగయ్య, ఎం ఏడుకొండలు, ఎం నాగేశ్వరావుముఖ్య తదితరులు పాల్గొన్నారు

## బాపట్లలో దళిత ఎమ్మెల్యే నక్క ఆనందబాబు ఘోర అవమానం...

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 16:బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ని ఆహ్వానించారు....సభ వధ ఫ్లెక్సీలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఫోటోలు ఏర్పాటు చేశారు.... వేమూరు ఎమ్మెల్యే ఫోటో మాత్రం కావాలని తీసేసారు....నామమాత్రంగా ఒకటి రెండు బ్యానర్ల లో మాత్రమే ఎమ్మెల్యే నక్క ఆనందబాబు ఫోటో ఏర్పాటు చేయడంతో నియోజకవర్గంలో ఇప్పుడు తీవ్ర చర్చగా మారింది...మాజీ మంత్రిగా పోలెట్ బ్యూరో సభ్యులుగా రాష్ట్రంలో టాప్ లీడర్ గా ఉండే నక్క ఆనందబాబు ఫోటో తీయడం వెనుక ఉన్న అర్థం ఏమిటి అని రాజకీయ విశ్లేషకులు మాట్లాడుకుంటున్నారు

## తెరపైకి మంత్రివర్గ ప్రక్షాళన

**విజయవాడ, డిసెంబర్ 16, పెన్ పవర్:** రాష్ట్ర రాజకీయాల్లో మంత్రివర్గ ప్రక్షాళన అంశం మళ్లీ చర్చకు వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండేళ్ల పాలన దిశగా అడుగులు వేస్తుండటంతో, ఈ సమయంలో మంత్రివర్గంలో మార్పులు ఉంటాయా లేదా అనే ఆసక్తి పార్టీ వర్గాల్లో పెరిగింది. చాలా మంది నేతలు ఈ అవకాశంపై ఆశలు పెట్టుకున్నారు. దాదాపు పది నుంచి పదిహేను మంది వరకు మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో అనుభవజ్ఞులైన సీనియర్లతో పాటు తొలిసారి అవకాశం కోసం ఎదురుచూస్తున్న జూనియర్లు కూడా ఉన్నారు.కొద్ది నెలల క్రితమే మంత్రివర్గంలో మార్పులు జరుగుతాయన్న ప్రచారం జోరుగా సాగింది. కొందరు మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారన్న వార్తలు రావడంతో, వారిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఏర్పడింది. అయితే ఆ తర్వాత ఈ అంశం అనూహ్యంగా తెరమరుగైంది. అప్పటి నుంచి మంత్రివర్గ ప్రక్షాళనపై స్పష్టత రాకపోవడంతో నేతల్లో అయోమయం నెలకొంది.ఇప్పుడు మళ్లీ ఈ విషయం టిడిపి లో చర్చకు వస్తోంది. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం నుంచి దక్షిణాంధ్రలోని చిత్తూరు వరకు పలువురు కీలక నాయకులు మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు కొంతమంది ఎమ్మెల్సీలు కూడా ఈ రేసులో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడ్డామని, తమకు అవకాశం ఇవ్వాలనే భావనతో వారు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.అయితే, ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి ఇప్పటివరకు పూర్తిగా దృష్టి పెట్టలేదన్న అభిప్రాయం ఉంది. అసలు ఈసారి మంత్రివర్గ ప్రక్షాళన ఉండకపోవచ్చన్న మాట కూడా పార్టీలో వినిపిస్తోంది. గతంలో 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఒకసారి మాత్రమే చిన్నపాటి మార్పులు చేశారు. అప్పట్లో ఒకరిద్దరు మంత్రులను మార్చి మిగిలిన వారిని కొనసాగించారు. ఆ విధానమే ఇప్పుడు కూడా అనుసరించే అవకాశం ఉందని కొందరు నేతలు అంటున్నారు.వైసీపీ పాలనలో మొత్తం మంత్రివర్గాన్ని మార్చిన విధానం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఒకరిద్దరిని తప్ప మిగిలిన వారందరినీ తొలగించి కొత్తవారిని తీసుకోవడం వల్ల శాఖల పనితీరుపై ప్రభావం పడిందన్న విమర్శలు వచ్చాయి. అదే పరిస్థితి మళ్లీ రాకూడదన్న ఆలోచనతో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పార్టీ వర్గాల అంచనా. ప్రస్తుతం ఒక మంత్రి పదవి ఖాళీగా ఉండగా, అవసరమైతే మరో రెండు లేదా మూడు స్థానాల్లో మాత్రమే మార్పులు చేసే అవకాశముందని చెబుతున్నారు. చివరికి ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి, కానీ ఆశావహుల ఎదురుచూపులు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

## ప్రతికూలతను..అనుకూలంగా మార్చుకొని

**శ్రీకాకుళం డిసెంబర్ 16, పెన్ పవర్:** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుయువ రాజకీయ నాయకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీఇద్దరి విశ్వాసాన్ని పొందిన నేతగా ఆయనకు పేరుంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం ఉండటంతో పాటు పార్లమెంటులో ఏ అంశంపైనైనా ధైర్యంగా, స్పష్టంగా మాట్లాడగల నైపుణ్యం ఆయనకు ఉంది. ఈ లక్షణాలే ఆయనకు నలభై ఏళ్ల వయసు కూడా రాకముందే కేంద్రంలోని కీలకమైన శాఖ బాధ్యతలు అప్పగించే స్థాయికి తీసుకెళ్లాయి. అలా ఆయనకు పౌర విమానయాన శాఖ బాధ్యతలు లభించాయిఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన యువ నేతకు కేబినెట్ హోదా రావడంతో, ఇంత పెద్ద బాధ్యతను ఆయన సమర్థంగా నిర్వర్తించగలరా అన్న సందేహాలు మొదట్లో కొందరిలో కనిపించాయి. కానీ నెమ్మదిగా తన పనితీరుతో ఆ అనుమానాలను తగ్గిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది జూన్ నెలలో ఆయనకు పెద్ద సవాల్ ఎదురైంది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సమీపంలో ఎయిర్ ఇండియా ( విమానం ప్రమాదానికి గురై సుమారు 250 మంది ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో సంస్థ నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. అప్పట్లో విమానయాన రంగంపై ప్రభుత్వ పర్యవేక్షణ మరింత బలంగా ఉండాలన్న విమర్శలు వినిపించాయి.ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపిస్తామని కేంద్ర మంత్రి హోదాలో రామ్మోహన్ నాయుడు స్పష్టంగా ప్రకటించారు. ఆ ఘటనపై రూమర్స్ తగ్గకముందే మరో పెద్ద సమస్య తలెత్తింది. ఇండిగో సంస్థకు సంబంధించిన వివాదాలు ఒక్కసారిగా జాతీయస్థాయిలో చర్చకు వచ్చాయి. దీనితో ప్రతిపక్షాలు మాత్రమే కాకుండా జాతీయ మీడియా కూడా ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో ఒకవైపు సభలో సమాధానాలు ఇవ్వడం, మరోవైపు మీడియాను ఎదుర్కోవడం, అదే సమయంలో సంబంధిత శాఖాపరమైన చర్యలు చేపట్టడం వల్ల ఆయన తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు.రామ్మోహన్ నాయుడు రాజకీయంగా ఇబ్బందుల్లో పడ్డారని, ఆయన పదవికే ముప్పు ఉందన్న ప్రచారం కూడా జరిగింది. అయితే ఈ దశలోనే ఆయన తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. పార్లమెంటులో ఇచ్చిన సమర్థవంతమైన సమాధానాలతో విమానయాన రంగం మోనోపలీ అవుతోందన్న ఆరోపణలకు తగిన వివరణ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దేశీయ విమానయాన రంగంలో సంస్కరణలు తీసుకువస్తున్నామని వివరించారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంగా చెప్పారుజాతీయ టీవీ చర్చల్లో కూడా ఆయన ధైర్యంగా తన వాదనలు వినిపించారు. ఫలితంగా విమర్శలు క్రమంగా తగ్గాయి. ఒక సంఘటన వల్ల వచ్చిన ప్రతికూలతను తనకు అనుకూలంగా మలుచుకోవడంలో ఆయన కొంతవరకు విజయవంతమయ్యారని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మంచి లేదా చెడు కారణమైనా, ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా ఆయన పేరు మరింతగా వినిపించింది. యువ కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు ముందున్న రోజుల్లో ఎలా రాణిస్తారన్న ఆసక్తి ఇప్పుడు మరింత పెరిగిందని చెప్పాలి.

## స్రవంతి తప్పటడుగులు...

**నెల్లూరు, డిసెంబర్ 16, పెన్ పవర్:** పార్టీలు మారే రాజకీయ నేతలకు విలువ ఉండదు. అందులో ముఖ్యంగా ఒక స్థాయి నేతలకు పార్టీ మారితే అస్సలు పట్టించుకోరు. నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతి కూడా ఇదే కోవలోకి వస్తారు. నెల్లూరు కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికల్లో అన్ని డివిజన్లను వైసీపీ నాడు గెలుచుకుంది. సామాజికవర్గం కోణంలో పొట్లూరి స్రవంతిని నాడు జగన్ మేయర్ గా ఎంపిక చేశారు. నాడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరులుగా ఉండే మేయర్ స్రవంతి, ఆమె భర్తకు ఆ పదవి లభించింది. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వారిద్దరూ కోటంరెడ్డి వెంట టీడీపీకి అనుకూలంగా మారారు. టీడీపీలో చేరారు. కానీ తర్వాత మొన్నటి శాసనసభ ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి వ్యతిరేకంగా ఆదాల ప్రభాకర్ రెడ్డికి అనుకూలంగా ప్రచారం చేశారు.కానీ బ్యాడ్ లక్.. వైసీపీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుందని భావిస్తే కూటమి ప్రభుత్వం కొలువు దీరింది. అయితే తాను గిరిజన మహిళ కావడంతో తన పదవికి ఎసరు ఉండదని నమ్మినట్లుంది. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే తిరిగి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అంటే.. టీడీపీ చెంతకు చేరడానికి మొగ్గు చూపారు. కానీ కోటంరెడ్డి దగ్గరకు చేరనివ్వలేదు. దీంతో మేయర్ కొంత న్యూట్రల్ గానే ఉన్నారు. ఇప్పుడు మేయర్ రాజీనామా చేయాల్సి వచ్చిందంటే కారణం.. ఇటు టీడీపీ నేత కోటంరెడ్డి వద్ద నమ్మకాన్ని కోల్పోవడం... అటు వైసీపీ కార్పొరేటర్ల నుంచి కూడా సరైన మద్దతు లభించకపోవడమేనన్నది తెలుసుకోవాలి. ఎందుకంటే స్రవంతి వైసీపీలోనూ మళ్లీ చేరలేకపోయారు.ఇలా రెంటికి చెడ్డ రేవడిలా మారిపోయినట్లు కనిపిస్తుంది. తాజాగా మేయర్ పదవికి పొట్లూరి స్రవంతి రాజీనామా చేశారు. ఆ రాజీనామాను వెంటనే కలెక్టర్ ఆమోదించారు. ఈ నెల 18వ తేదీన అవిశ్వాసం చివరకు మేయర్ ఎన్నికకు దారితీసేలా ఉంది. తాత్కాలిక మేయర్ గా రూప్ కుమార్ యాదవ్ ను కలెక్టర్ నియమించారు. ఇప్పుడు కోటంరెడ్డి శ్రీధర్ పై ఎన్ని ఆరోపణలు చేసినా అవి చెల్లుబాటు కావు. విమర్శలకు వాల్యూ ఉండదు. నమ్మి పెద్ద పదవి ఇచ్చిన వారి వెంట ఉండకుండా స్రవంతి ఆమె భర్త ఇష్టమొచ్చిన రీతిలో పార్టీ కండువాలు మార్చేయడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తింది. నిజంగా ఇది వారు చేజేతులా చేసుకున్నదే. కొందరంతే.. అలా వెలిగి.. అలా రాజకీయంగా ఆరిపోతారంతే. అందులో మేయర్ దంపతులు కూడా ఒకరని అనుకోవాల్సి ఉంటుంది. సింహపురి రాజకీయాలను శాసిద్దామనుకుని వచ్చిన వారు వేసిన తప్పటడుగులు రాజకీయంగా సమాధిని చేసినట్లయింది.

# జగన్ కు రోజా షాక్



**తిరుపతి, డిసెంబర్ 16, పెన్ పవర్:**
వైసీపీ పార్టీలో ఫైర్ బ్రాండ్లలో మాజీ మంత్రి రోజా ఒకరు. జగన్మోహన్ రెడ్డి పట్ల వీర విధేయత ప్రదర్శించిన నేతల్లో కూడా ఆమె ముందుంటారు. అయితే ఇటీవల ఆమె పెద్దగా కనిపించడం లేదు. సహజంగానే సినీ పరిశ్రమకు చెందిన ఆమె బిజీగా ఉంటారు. అందుకే కనిపించడం లేదని అంత భావించారు. అయితే ఆమె హై కమాండ్ పై మనస్థాపంతోనే పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అయితే రోజాపై ఇటువంటి ప్రచారం కొత్త కాదు. మొన్నటి ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ఇదే తరహా ప్రచారం నడిచింది. ఆమె తమిళ చిత్ర పరిశ్రమ వైపు మళ్లీ వెళ్ళినట్లు.. అక్కడే స్థిరపడతారని టాక్ నడిచింది. రాజకీయాలు విడిచి పెడతారని కూడా విశ్లేషణలు వచ్చాయి. కానీ ఆమె తిరిగి తాడేపల్లి ప్యాలెస్ లో హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. కానీ ఇప్పుడు ఉన్నఫలంగా కనిపించడం లేదు. ఇటీవల జరిగిన పరిణామాలతోనే ఆమె కనిపించడం లేదని తెలుస్తోంది.చిత్తూరు జిల్లా నగిరి నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించారు రోజా. రెండుసార్లు కూడా అతి కష్టం మీద గెలిచారు. 2019లో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం ఇచ్చింది. ఆ సమయంలో సైతం నగిరి నుంచి తక్కువ మెజారిటీతో గెలిచారు రోజా. అయితే ఇందుకు సొంత పార్టీ నేతల వెన్నుపోటు కారణమని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేయకముందే దీనిపైనే రోజా ఫిర్యాదు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కొత్త కాబట్టి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక పట్టించుకోలేదు. అయితే 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత రోజాకు మంత్రి పదవి ఇవ్వలేదు. అందుకు సొంత పార్టీ నేతలే అడ్డుకున్నారని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. విస్తరణలో మంత్రి పదవి వచ్చాక అందరి లెక్క తేల్చుతానని హెచ్చరించారు. అయితే ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా, ఆపై మంత్రిగా వ్యవహరించిన రోజా సొంత పార్టీ వారిని లెక్క చేయలేదన్న విమర్శ ఉంది.మొన్నటి ఎన్నికల్లో రోజాకుటిక్కెట్టు ఇవ్వొద్దని సొంత పార్టీ నేతలే కోరారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆమెపై ఎంతో నమ్మకం ఉంచి టికెట్ ఇచ్చారు. అయితే ఆమె ఘోరంగా ఓడిపోయారు. ఎన్నికల పోలింగ్ జరిగిన నాడే సొంత పార్టీ నేతలపై విమర్శలు చేశారు. తమ పార్టీ నేతలే ప్రత్యర్థి తో చేతులు కలిపారని ఆరోపించారు. అయినా సరే తానే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కానీ భారీ ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పుడు కూడా అధినేత జగన్మోహన్ రెడ్డికి సొంత పార్టీ నేతలపై ఫిర్యాదు చేశారు. ఆయన పట్టించుకోలేదు. అయితే ఇటీవల నగిరి నియోజకవర్గంలో రెండు మండలాలు టిడిపి ఖాతాలో పడ్డాయి. వైసీపీ ఎంపీపీలపై అవిశ్వాసం పెట్టి టీడీపీ కైవసం చేసుకుంది. దీనిపై కూడా హై కమాండ్ కు ఫిర్యాదు చేశారు రోజా. సొంత పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ జగన్ పట్టించుకోకపోయేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఇక రాజకీయాలు చేయడం వేస్ట్ అని.. వైసీపీలో కొనసాగడం కష్టమేనని తన అనుచరుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. మరి రోజా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి

# దివ్య వృక్షాల పెంపకంపై టీటీడీ దూరదృష్టి

**తిరుమల, డిసెంబర్ 16, పెన్ పవర్:**
దేశంలోనే తొలిసారిగా ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దిశానిర్దేశం చేసే దివ్య వృక్షాల ప్రాజెక్టుకు టీటీడీ శ్రీకారం చుట్టింది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం ప్రాచీన, ఆగమ శాస్త్రాలకు అనుగుణమైన హిందూ దేవాలయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన ధ్వజస్తంభాల నిర్మాణానికి అవసరమైన దివ్య వృక్షాలను టీటీడీ స్వయంగా పెంచి, పరిరక్షించి వినియోగించడమేనన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో రూపొందించిన తిరుమల అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. సంప్రదాయాల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే బాధ్యతాయుత పాలనకు ఇది నిదర్శనమని బీ.ఆర్ నాయుడు అన్నారు.ధ్వజస్తంభం కేవలం నిర్మాణాత్మక అంశం మాత్రమే కాదు. అది భౌతిక లోకానికి, దైవ లోకానికి మధ్య ఉన్న శాశ్వత బంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ఆలయ ప్రాంగణంలో నిటారుగా నిలిచి ఉండే ధ్వజస్తంభం భక్తి, పవిత్రత, దైవ సన్నిధిని ప్రతిబింబిస్తుంది. ఆగమశాస్త్రాల ప్రకారం ధ్వజస్తంభం నిటారుగా పెరిగిన ఒకే చెట్టుకు చెందిన పవిత్ర వృక్ష కాండంతో తయారు చేయాలి. ఆ వృక్షాన్ని ఆధ్యాత్మిక, జ్యోతిష్య, విధి విధానాలకు అనుగుణంగా ఎంపిక చేసి, ఏళ్ల తరబడి సంరక్షించి, ఆపై శాస్త్రోక్తంగా కైంకర్యాలు నిర్వహించిన అనంతరం వినియోగిస్తారు.

ఆగమ సంప్రదాయాల ప్రకారం ధ్వజస్తంభాల తయారీలో సాధారణంగా టేకు, ఏగిశా (ఇండియన్ కినో), టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను వినియోగిస్తారు. ఇవి బలంగా, దీర్ఘకాలికంగా నిటారుగా పెరిగే స్వభావం కలిగి ఉండటం వల్ల ధ్వజస్తంభం అవసరాలకు అనుకూలంగా ఉంటాయి. పరిపక్వత చెందిన తర్వాత ఆ వృక్షాన్ని శాస్త్రోక్తంగా పూజించి, ఆపై ధ్వజస్తంభంగా రూపకల్పన చేస్తారు. అనంతరం దానిని కవచంతో కప్పి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లాంటి అత్యంత పవిత్ర ఆలయాల్లో స్వర్ణ కవచంతో అలంకరిస్తారు. ఇక రాజగోపురం, గర్భగుడి విమానం మధ్య పవిత్ర ప్రదేశంలో ప్రతిష్ఠించే ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఆవిష్కరిస్తారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని ప్రకటించే ఈ ధ్వజారోహణం సమస్త లోకాల్లోని దేవతలను ఆహ్వానించే శుభ సూచకంగా నిలుస్తుంది.ఇక దేశవ్యాప్తంగా 60కి పైగా ఆలయాలను టీటీడీ నిర్వహిస్తోంది. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాలను ఆగమ నియమాలకు అనుగుణంగా నిర్మించే బాధ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ దివ్య వృక్షాల ప్రాజెక్టును అత్యంత దూరదృష్టితో ప్రారంభిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా కాలక్రమేణ మార్పు అవసరమైన ధ్వజస్తంభాల స్థానంలో శాస్త్రోక్తంగా కొత్త ధ్వజస్తంభాలను ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో టీటీడీ నిర్మించనున్న ఆలయాలకు అవసరమైన ధ్వజస్తంభాల కోసం పవిత్రమైన కలపను ముందుగానే సిద్ధం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దివ్య వృక్షాల ప్రాజెక్టు కోసం కేటాయించాలని టీటీడీ బోర్డు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమలుతో, ధ్వజస్తంభాల కోసం అవసరమైన దివ్య వృక్షాలను స్వయంగా పెంచే తొలి దేవాలయ సంస్థగా టీటీడీ దేశంలో చరిత్ర సృష్టించనుంది. దీని ద్వారా ఆగమ శుద్ధి, ఆధ్యాత్మిక పవిత్రత, పర్యావరణ బాధ్యత, సంస్థాగత స్వావలంబనను తరతరాలకు కొనసాగించగలుగుతామని టీటీడీ స్పష్టం చేసింది.

ఇక థర్డ్ పార్టీ తనిఖీలు

కల్తీ నెయ్యి, నకిలీ పట్టు దుపట్టాలకు సంబంధించిన కేసుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న సేకరణ, నాణ్యత తనిఖీ వ్యవస్థలను బలోపేతం చేయాలని టీటీడీ భావిస్తోంది. నెయ్యి కల్తీ కేసుపై ప్రస్తుత దర్యాప్తులో సరఫరా గొలుసులో తీవ్రమైన లోపాలు వెల్లడయ్యాయని, నాణ్యత, జవాబుదారీతనం నిర్ధారించడానికి స్పష్టమైన, ఏకరీతి సేకరణ వ్యవస్థ అవసరాన్ని టీటీడీ ఆలోచన చేస్తోందిసేకరణలో లొసుగులను నిలిపివేయడానికి సమగ్ర సేకరణ మాన్యువల్ అవసరమని ట్రస్ట్ బోర్డు భావించిందని ఓ అధికారి తెలిపారు. థర్డ్ పార్టీ సర్టిఫికేషన్ విషయంలో భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ నిబంధనలకు అనుగుణంగా స్పష్టంగా నిర్వచించిన విధానాలు, సరఫరా గొలుసులను బలోపేతం చేయాలని టీటీడీ భావించింది. కల్తీని, నాణ్యత లేని సామాగ్రిని అడ్డుకోవడం, ఆలయ సంబంధిత సేవలకు ఉపయోగించే పదార్థాలపై విశ్వాసాన్ని పునరుద్ధరించడం దీని లక్ష్యమని అధికారి తెలిపారు.కొత్త మాన్యువల్ ట్రస్ట్.. టీటీడీ చేసే అన్ని కొనుగోళ్లకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. ఇది ఉత్పత్తి వివరణలు, నమూనా సేకరణ, నిర్వహణ, నాణ్యత తనిఖీలు, సరఫరా ఒప్పందాలు, డెలివరీ షెడ్యూల్‌లు, సరఫరాదారులకు సాంకేతిక, ఆర్థిక అర్హత ప్రమాణాలకు సంబంధించిన విధానాలను చెబుతుంది.టీటీడీ తీసుకురాబోయే కొత్త వ్యవస్థకు అంతర్గత ప్రయోగశాల పరీక్ష కోసం స్పష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలతో పాటు, తప్పనిసరి థర్డ్ పార్టీ ధృవీకరణ అవసరం. అన్ని సేకరణలు %ఖీూూూ×%, ఇతర వర్తించే నియమాలను కచ్చితంగా పాటించాలి.ఆలయ పూజలు, అన్నదానం, వసతి, ఇతర కార్యకలాపాల కోసం దాదాపు 300 రకాల సామాగ్రిని సేకరించడానికి టీటీడీ ప్రతి సంవత్సరం సుమారు రూ.700 కోట్లు ఖర్చు చేస్తుంది. నెయ్యి ఒక్కటే వార్షిక వ్యయం దాదాపు రూ.70 కోట్లు. గిడ్డంగి సామర్థ్యం సరిపోకపోవడం, ఆధునిక నిల్వ పద్ధతులు లేకపోవడంపై టీటీడీ బోర్డు ఆలోచన చేస్తోంది. ఎందుకంటే ఇది జాబితా నిర్వహణ, మెటీరియల్ నాణ్యత రెండింటికీ ప్రమాదాలను కలిగిస్తుంది.సంస్కరణల్లో భాగంగా క్లైమెట్ కంట్రోల్ స్టోరేజ్, శాస్త్రీయ జాబితా నిర్వహణ వ్యవస్థలు, ఉష్ణోగ్రత, తేమ, పరిశుభ్రత ఆటోమేటెడ్ పర్యవేక్షణ, డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, అగ్ని మరియు ఆహార-భద్రత-అనుకూల మౌలిక సదుపాయాలతో కూడిన అదనపు గిడ్డంగి సౌకర్యాలను తీసుకురావాలని టీటీడీ భావిస్తోంది.

# వైసీపీ బలమా... బలహీనతా...



**గుంటూరు డిసెంబర్ 16, పెన్ పవర్:**
రాజకీయాలు ఎప్పుడూ ఒకే విధంగా సాగవు. ఒక్కోసారి ఊహించని మలుపులు తిరుగుతాయి. పరిస్థితులను గమనిస్తూ సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే నాయకులే రాజకీయాల్లో నిలదొక్కుకుంటారు. కొందరు రాజకీయాలను ఒక పోరాటంగా చూస్తే, మరికొందరు దాన్ని ఒక వ్యూహాత్మక ఆటలా భావిస్తారు. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లే క్రమంలో అవసరమైతే నిర్ణయాలను మార్చుకోవడం, పొత్తులు పెట్టుకోవడం సాధారణమే. కానీ వైసీపీ మాత్రం మొదటి నుంచీ తనదైన ఆలోచనా విధానంతో ముందుకు సాగుతోంది.వైసీపీ అధినాయకత్వం పొత్తుల రాజకీయాలకు దూరంగా ఉండాలని స్పష్టమైన నిర్ణయంతో ఉంది. ఇతర పార్టీలతో కలిసి వెళ్లడం కంటే ఒంటరిగా బరిలోకి దిగడమే తమ సిద్ధాంతమని ఆ పార్టీ నేతలు పలుమార్లు చెప్పారు. ఈ విధానం వల్లే దేశ రాజకీయాల్లో వైసీపీని ప్రత్యేకంగా చూస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దేశవ్యాప్తంగా చాలా పార్టీలు అవసరాన్ని బట్టి పొత్తులు పెట్టుకుని అధికారాన్ని సాధించాయి. అది తప్పు కాదని, రాజకీయాల్లో సాధారణ వ్యూహమేనని భావిస్తారు. అయినప్పటికీ వైసీపీ మాత్రం సింగిల్‌గా పోటీ చేయడమే తన గుర్తింపుగా కొనసాగిస్తోంది.కాలక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులు బాగా మారాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బలమైన ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. భవిష్యత్తులో 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మూడు ప్రధాన పార్టీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో వైసీపీ మళ్లీ ఒంటరిగానే బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఇతర పార్టీలతో కలిసి వెళ్లే ఆలోచన ఆ పార్టీకి లేదనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.వామపక్షాలు, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి పార్టీలను కలుపుకుని వైసీపీ ఒక ప్రతిపక్ష కూటమిని ఏర్పాటు చేసే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. కానీ పార్టీ అధినాయకత్వం ఆ దిశగా ఆసక్తి చూపడం లేదని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 2029లో కూటమి రాజకీయాల ముందు వైసీపీ అవకాశాలు ఎలా ఉంటాయన్న అంశంపై పార్టీ లోపల కూడా ఆలోచనలు జరుగుతున్నాయట.ఇదే సందర్భంలో నెల్లూరు జిల్లా కు చెందిన మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ చర్చకు వస్తున్నాయి. అప్పట్లో బీజేపీ తో పొత్తు పెట్టుకుని ఉండాల్సిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ఒక్కరి మాట మాత్రమే కాదు, చాలామందిలో ఇలాంటి భావన ఉందని అంటున్నారు. కారణం కేంద్రంలో బీజేపీ బలంగా ఉండటం, ఆ పార్టీ మద్దతుతో రాష్ట్రంలో గెలుపు సులువవుతుందన్న అంచనా.అయితే బీజేపీతో పొత్తు పెట్టుకుంటే వైసీపీకి కొంత ఓటు బ్యాంకు దూరమవుతుందన్న భయం అధినాయకత్వంలో ఉందని ప్రచారం. మరోవైపు బీజేపీ కూడా వైసీపీతో కలిసి రావడానికి ఆసక్తి చూపడం లేదని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు నాయుడు తో సన్నిహితంగా ఉండడానికే బీజేపీ ప్రాధాన్యం ఇస్తోందని, జాతీయ స్థాయిలో ఆయన పాత్ర కీలకమని ఆ పార్టీ భావిస్తోందని అంటున్నారు. ఈ పరిణామాలన్నింటిని చూస్తే 2024కు ముందు పరిస్థితులు ఎలా ఉన్నా, ఇప్పటి రాజకీయ సమీకరణల్లో వైసీపీ%-%బీజేపీ పొత్తు సాధ్యమయ్యే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో రాజకీయాలు ఎలాంటి మలుపు తిరుగుతాయో చూడాల్సిందే అని విశ్లేషకులు అంటున్నారు.

## 20 ఏళ్ల కుర్ర క్రికెటర్.. ఐపీఎల్ వేలంలో సంచలనం.. రూ.14.2 కోట్లు పలికాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ వేలంలో సంచలనం నమోదైంది. రూ.30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన 20 ఏళ్ల కుర్ర క్రికెటర్ ప్రశాంత్ వీర్ కళ్లు చెదిరే ధర పలికాడు. రూ.14.2 కోట్ల భారీ ధరకు ప్రశాంత్ వీర్?ను చెన్నై సూపర్ కింగ్స్ కొనుగోలు చేసింది. తద్వారా వేలం చరిత్రలో అత్యంత ఖరీదైన అన్‌క్యాప్డ్ ఆటగాడిగా ప్రశాంత్ వీర్ రికార్డ్ సృష్టించాడు. రూ.30 లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన ఈ ఆల్ రౌండర్‌ను దక్కించుకునేందుకు ఫ్రాంచైజీలు పోటీ పడ్డాయి. ముఖ్యంగా సీఎస్కే, ఎస్ఆర్‌హెచ్ పోటా పోటీగా ధర పెంచుకుంటూపోయాయి. రూ.14 కోట్ల దగ్గర హైదరాబాద్ వెనక్కి తగ్గగా.. రూ.14.2 కోట్లకు ప్రశాంత్ వీర్?ను చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది. ఇటీవల జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతంగా రాణించడం ద్వారా ప్రశాంత్ వీర్ ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్శించాడు. ఈ క్రమంలోనే వేలంలో కళ్లు చెదిరే ధరకు అమ్ముడుపోయాడు ఈ యువ క్రికెటర్. ఉత్తరప్రదేశ్?కు చెందిన 20 ఏళ్ల ప్రశాంత్ వీర్ ఆల్ రౌండర్. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్?తో పాటు హార్డ్ హిట్టింగ్ చేయగలడు. టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాలా ఆడగల సత్తా ఉంది. ముఖ్యంగా లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ షాట్లు కొట్టగలడు. ఇటీవల టీ20 ఫార్మాట్?లో జరిగిన దేశవాళీ లీగ్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఒకే మ్యాచ్‌లో 10 బంతుల్లో 37 రన్స్ కొట్టి, 3 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. దీంతోనే ఈ ఆల్ రౌండర్?పై ఐపీఎల్ ఫ్రాంచైజీలు కన్నేశాయి. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ ప్రశాంత్ వీర్?ను కొనుగోలు చేసి రవీంద్ర జడేజా స్థానాన్ని భర్తీ చేయాలని ప్లాన్ వేసింది. ఇందులో భాగంగానే మినీ వేలంలో ఇతర ఫ్రాంచైజీలతో పోటీ పడి మరీ ప్రశాంత్ వీర్ ను రూ.14.2 కోట్ల భారీ ధరకు సీఎస్కే దక్కించుకుంది.

## ఐపీఎల్ వేలంలో రికార్డు ధర లభించడంపై కామెరాన్ గ్రీన్ స్పందన

ఐపీఎల్ 2026 వేలంలో కామెరాన్ గ్రీన్‌కు రికార్డు ధర
రూ. 25.20 కోట్లకు దక్కించుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్
కేకేఆర్ జట్టులోకి రావడంపై గ్రీన్ సంతోషం
ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా గుర్తింపు
మిచెల్ స్టార్క్ రికార్డును అధిగమించిన ఆసీస్ ఆల్‌రౌండర్



**హైదరాబాద్ పెన్ పవర్:** "ఈ ఏడాది ఐపీఎల్‌లో కోల్‌కతా జట్టులో భాగమైనందుకు చాలా ఉత్సాహంగా ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో ఆడేందుకు, అక్కడి వాతావరణాన్ని ఆస్వాదించేందుకు ఎదురుచూస్తున్నాను. ఈ ఏడాది మాకు గొప్పగా ఉంటుందని ఆశిస్తున్నాను. త్వరలో కలుద్దాం" అని ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2026 వేలంలో అతడిని కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) రికార్డు స్థాయిలో రూ. 25.20 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో కేకేఆర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలో గ్రీన్ తన స్పందనను తెలియజేశాడు. అబుదాబిలోని ఎతిహాద్ ఎరీనాలో మంగళవారం జరిగిన ఈ వేలంలో గ్రీన్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. గతంలో కేకేఆర్ జట్టు రూ. 24.75 కోట్లకు కొనుగోలు చేసిన తన సహచర ఆటగాడు మిచెల్ స్టార్క్ రికార్డును గ్రీన్ అధిగమించాడు. నిజానికి, రిజిస్ట్రేషన్‌లో పొరపాటు కారణంగా అతడి పేరు 'బ్యాటర్'గా నమోదైనప్పటికీ, తాను టోర్నమెంట్‌లో బౌలింగ్ కూడా చేస్తానని స్పష్టం చేశాడు. రూ. 2 కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన గ్రీన్ కోసం తొలుత కోల్‌కతా, రాజస్థాన్ రాయల్స్ పోటీపడ్డాయి. బిడ్ రూ. 13 కోట్లకు చేరిన తర్వాత రాజస్థాన్ తప్పుకోవడంతో, చెన్నై సూపర్ కింగ్స్ బరిలోకి దిగింది. అత్యధికంగా రూ. 64.30 కోట్ల పర్సుతో వేలంలోకి వచ్చిన కేకేఆర్, చివరి వరకు పోటీపడి గ్రీన్‌ను సొంతం చేసుకుంది. కామెరాన్ గ్రీన్ 2023లో ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాడు. ఆనాడు అతడిని ముంబై జట్టు రూ. 17.5 కోట్లకు కొనుగోలు చేసింది.

## ఐపీఎల్ వేలంలో జాక్‌పాట్ కొట్టిన పతిరణ... కలలో కూడా ఊహించని ధర




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ వేలంలో శ్రీలంక యువ పేసర్ మతీశ పతిరణ జాక్‌పాట్ కొట్టాడు. అతడిని కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీ ఏకంగా రూ.18 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. తన అసాధారణ బౌలింగ్ శైలితో గుర్తింపు పొందిన

- శ్రీలంక యువ పేసర్ మతీశ పతిరణకు భారీ ధర
- రూ.18 కోట్లకు కొనుగోలు చేసిన కోల్‌కతా నైట్‌రైడర్స్
- పతిరణ కోసం పర్సులో పెద్ద మొత్తాన్ని వెచ్చించిన కేకేఆర్
- టిమ్ సౌథీ, డ్వేన్ బ్రావోల మార్గదర్శకత్వంలో ఆడనున్న పతిరణ

ఈ యార్కర్ స్పెషలిస్ట్ కోసం కేకేఆర్ తమ పర్సులోని అధిక మొత్తాన్ని వెచ్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొనుగోలుతో కోల్‌కతా బౌలింగ్ విభాగం మరింత పటిష్ఠంగా మారింది.

ఇప్పటికే జట్టుతో ఉన్న అనుభవజ్ఞులైన టిమ్ సౌథీ, డ్వేన్ బ్రావోల మార్గదర్శకత్వంలో పతిరణ ఆడనున్నాడు. వీరిద్దరి పర్యవేక్షణలో అతని నైపుణ్యాలు మరింత మెరుగవుతాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. గత సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన పతిరణ, డెత్ ఓవర్లలో తన అద్భుతమైన బౌలింగ్‌తో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు కేకేఆర్ తరఫున కూడా అదే ప్రదర్శనను పునరావృతం చేస్తాడని ఫ్రాంచైజీ యాజమాన్యం గట్టి నమ్మకంతో ఉంది. ఈ వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్లలో పతిరణ ఒకడిగా నిలిచాడు.



తు మేరీ మెయిన్ తేరా ప్రమోషన్ కోసం పసుపు రంగు లెహంగాలో అనన్య పాండే స్టన్స్

# 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా?

1000 కోట్ల క్లబ్ అన్నది టాలీవుడ్ కి ఇప్పుడు కామన్ గా మారిన పదం. %-%బాహుబలి%-,-% ఆర్ ఆర్ ఆర్%-, -%పుష్ప%-, -%కల్కి 2898%-% లాంటి చిత్రాలు 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో? ఇండియన్ బాక్సాఫీస్ వద్ద టాలీవుడ్ యావరేజ్ టార్గెట్ 2000 కోట్లగా మారింది. ఎస్ ఎస్ ఎంబీ 29 %-%వారణాసి%-%, బన్నీ 26వ చిత్రాలైతే? అంతకు మించే హైప్ తీసుకొ స్తున్నాయి. రెండు సినిమాల టార్గెట్ 3000 కోట్ల టార్గెట్ గా బరిలోకి దిగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఆ సంగతి పక్కన బెడితే? 2025 లో మాత్రం టాలీవుడ్ నుంచి 1000 కోట్ల వసూళ్ల సినిమా ఒకటీ లేదు.



### సంక్రాంతి తర్వాత అన్నీ చప్పగానే

రామ్ చరణ్ నటించిన %-%గేమ్ ఛేంజర్%-% భారీ అంచనాల మధ్య పాన్ ఇండియాలో రిలీజ్ అయినా? ఆశించిన ఫలితాలు రాలేదు. ఆ తర్వాత మరే చిత్రం కూడా ఆ రేంజ్ లో రిలీజ్ అవ్వలేదు. చాలా సినిమాలు రీజనల్ మార్కెట్ కే పరిమితమయ్యాయి. వీటిలో పెద్ద విజయం సాధించిన చిత్రమేది? అంటే %-%సంక్రాంతికి వస్తున్నాం%-% ఒకటి కనిపిస్తుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 300 కోట్ల వసూళ్లను సాధించింది. ఇదేమీ పాన్ ఇండియా రిలీజ్ కాదు. రీజనల్ మార్కెట్ కే పరిమితమైన చిత్రం. అయినా వెంకీ ఇమేజ్ అనీల్ మార్క్ ఎంటర్ టైనర్ కావడంతో? కనెక్ట్ అయింది.

### ప్రభాస్ రెండు సినిమాలతో:

మరి 2026 లో టాలీవుడ్ నుంచి 1000 కోట్లు సాధించే సత్తా ఉన్న చిత్రాలేంటి? అంటే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న %-%పెద్ది%-%పై అంచనాలున్నాయి. మార్చిలో ఈ సినిమా పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. అంతకు ముం దే? డార్లింగ్ ప్రభాస్ నటిస్తోన్న %-%ది రాజాసాబ్%-% సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుంది. మారుతి దర్శకత్వం వహిస్తోన్న సస్పెన్స్ కామెడీ థ్రిల్లర్ ఇది. ప్రభాస్ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని పాన్ ఇండియాలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ప్రచారం పనులు కూడా మొదలు పెట్టిన సంగతి తెలిసిందే.

### పెద్ది, పౌజీపై అంచనాలు:

మరి ఈ సినిమా 1000 కోట్ల పోటీ బరిలో ఉందా? అంటే ఇప్పుడే చెప్పలేం. నార్త్ ఆడియన్స్ కు కంటెంట్ కనెక్ట్ అవ్వడాన్ని బట్టి ఉంటుంది. %-%పుష్ప%-%లా కనెక్ట్ అయిందంటే? మాత్రం వసూళ్లతో బాక్సాఫీస్ మోతెక్కడం ఖాయం. అదే ఏడాది ప్రభాస్ నటిస్తోన్న %-%పౌజీ%-% కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తో న్న చిత్రమిది. ఇదోక పీరియాడిక్ యాక్షన్ చిత్రం కావడంతో? ఇండియా వైడ్ అంచనాలైతే భారీగా ఉన్నాయి. %-%పెద్ది%-%ని మించిన అంచనాలు %-%పౌజీ%-%పై ఉన్నాయి.

### గత గణాంకాలు ఆధారంగా:

యూనివర్శల్ కాన్సెప్ట్ కావడంతో? బజ్ నెలకొంది. భారీ వార్ కథలోనే ఓ బ్యూటీఫుల్ లవ్ స్టోరీని కూడా తీసుకు న్నాడు. %-%సీతారామం%-% లాంటి పాన్ ఇండియా సక్సెస్ కూడా హను ఖాతాలో ఉన్న నేపథ్యంలో అంచనాలు రెట్టింపు అవుతు న్నాయి. అయితే టాలీవుడ్ నుంచి రిలీజ్ అవుతోన్న ఏ పాన్ ఇండియా సినిమా అయినా? నార్త్ బెల్ట్ నుంచి కచ్చితంగా 200 కోట్లకు పైగా వసూళ్లను రాబడితే? 1000 కోట్ల క్లబ్ అన్నది సాధ్యమని గత సినిమా గణాంకాలు చెబుతున్నాయి.



ఎమరాల్డ్ గ్రీన్ లెహంగాలో పాలక్ తివారీ అబ్బురపరిచా డు

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965